# శుభోదయం!
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

తెలంగాణ సంపుటి :02 సంచిక :165 ఎడిటర్ వి.శ్రీనివాసరావు శనివారం సెప్టెంబర్ 06 2025


## న్యాయం వేగంగా,సులభంగా
# అందాలి

- 'ఈజ్ ఆఫ్ జస్టిస్' కోసం వర్చువల్ హియరింగ్స్ అవసరం: సీఎం చంద్రబాబు
- విశాఖలో అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు-ప్రత్యామ్నాయ వివాద పరిష్కారాలపై చర్చ
- వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్ అమలు చేయాలని సూచన
- పాల్గొన్న సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు



వివాదాల పరిష్కారానికి కోర్టుల బయట ప్రత్యామ్నాయ మార్గాలను ప్రోత్సహించాలని, న్యాయవ్యవస్థలో ఆధునిక సాంకేతికతను విరివిగా ఉపయోగించాలని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ మధ్యవర్తిత్వ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ప్రత్యామ్నాయ వివాద పరిష్కార విధానాల (ఆల్టర్నేటివ్ డిస్ప్యూట్ రిజల్యూషన్) ద్వారా ప్రజలకు న్యాయం మరింత వేగంగా, సమర్థవంతంగా అందుబాటులోకి వస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. 'ఈజ్ ఆఫ్ జస్టిస్' ప్రక్రియలో భాగంగా వర్చువల్ హియరింగ్స్, ఈ-ఫైలింగ్, మొబైల్ ద్వారా కేసు అప్‌డేట్స్ వంటి సౌకర్యాలు కల్పించడం అత్యవసరమని స్పష్టం చేశారు. ఈ సాంకేతిక మార్పులతో న్యాయ ప్రక్రియ సామాన్యులకు మరింత చేరువవుతుందని అన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ పీఎస్ నరసింహలతో పాటు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ కూడా హాజరయ్యారు. వీరితో పాటు పలువురు ఇతర న్యాయమూర్తులు, సీనియర్ న్యాయ నిపుణులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## దేశవ్యాప్తంగా ఒకే జీఎస్టీ రేటు
# ఇప్పట్లో అసాధ్యం



- స్పష్టం చేసిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్
- అభివృద్ధిలో అసమానతలే ప్రధాన కారణమని వెల్లడి
- బెంజ్ కారు, హవాయి చెప్పులపై ఒకే పన్ను అన్యాయమన్న మంత్రి
- పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తెచ్చే ఆలోచన లేదని స్పష్టం

దేశవ్యాప్తంగా 'ఒకే దేశం-ఒకే పన్ను' విధానాన్ని అమలు చేయడం ప్రస్తుత పరిస్థితుల్లో సాధ్యం కాదని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. విలాసవంతమైన బెంజ్ కారుపై, సామాన్యుడు వాడే హవాయి చెప్పులపై ఒకే రకమైన పన్ను విధించడం ఎంతమాత్రం సమంజసం కాదని ఆమె తేల్చి చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల మధ్య ఆర్థిక అభివృద్ధిలో తీవ్ర అసమానతలు ఉన్నాయని, ఇలాంటి సమయంలో ఒకే పన్ను రేటును అమలు చేయడం ఆచరణ సాధ్యం కాదని ఆమె పేర్కొన్నారు.ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. జీఎస్టీని ప్రవేశపెట్టిన దివంగత నేత అరుణ్ జైట్లీతో తనకు జరిగిన సంభాషణను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేసుకున్నారు. "బెంజ్ కారును, హవాయి చెప్పులను ఒకే గాటన కట్టి ఒకే పన్ను విధించగలమా? అని జైట్లీ గారు అనేవారు. బెంజ్ కారు కొనే వ్యక్తి ఎక్కువ పన్ను చెల్లించగలడు. కానీ, హవాయి చెప్పులు కొనే సామాన్యుడు అంత భారం మోయలేడు. అందుకే ప్రస్తుతానికి దేశంలో ఒకే జీఎస్టీ రేటు లేదు. అలా చేయడం అన్యాయం అవుతుంది" అని నిర్మల వివరించారు.దేశంలోని అన్ని ప్రాంతాలు సమానంగా ఆర్థిక అభివృద్ధి సాధించినప్పుడు మాత్రమే ఒకే పన్ను విధానం గురించి ఆలోచించగలమని ఆమె తెలిపారు. ప్రభుత్వం తగ్గించిన పన్నుల ప్రయోజనాలు పూర్తిగా వినియోగదారులకు చేరేలా కఠినమైన పర్యవేక్షణ ఉంటుందని ఆమె హామీ ఇచ్చారు.ఇదే సమయంలో, పరిశ్రమ వర్గాల నుంచి డిమాండ్లు వస్తున్నప్పటికీ పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకువచ్చే ఆలోచన ప్రస్తుతానికి లేదని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అలాగే, రియల్ ఎస్టేట్ డెవలపర్లకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పునరుద్ధరించే ప్రణాళికలు కూడా లేవని ఆమె తేల్చి చెప్పారు.

## ఆధారాలు చూపండి, లేదంటే
# చర్యలు తప్పవు:
### - వైసీపీకి అనిత హెచ్చరిక



ప్రభుత్వంపై సోషల్ మీడియా వేదికగా వైసీపీ విష ప్రచారం చేస్తోందని, ఇలాగే కొనసాగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత తీవ్రంగా హెచ్చరించారు. వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలకు ఏవైనా ఆధారాలు ఉంటే వాటిని బయటపెట్టాలని ఆమె సవాల్ విసిరారు. అలా ఆధారాలు చూపించలేని పక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆమె 'ఎక్స్' ఖాతాలో ఓ పోస్ట్ పెట్టారు.
ప్రజల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిన వైసీపీ... ఇప్పుడు ప్రభుత్వంపై నిర్లక్ష్యంగా బురద జల్లడమే పనిగా పెట్టుకుందని అనిత విమర్శించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం కించపరిచే ఉద్దేశంతో నేతలపై దుష్ప్రచారం చేయడం సరికాదని హితవు పలికారు. కల్పిత కథనాలను, అబద్ధాలను ప్రచారం చేయడాన్ని వాక్ స్వాతంత్ర్యంగా పరిగణించలేమని ఆమె తేల్చి చెప్పారు. తాము ఎప్పుడూ న్యాయమైన రాజకీయ చర్చను స్వాగతిస్తామని, కానీ ఉద్దేశపూర్వకంగా చేసే అసత్య ప్రచారాలను మాత్రం సహించే ప్రసక్తే లేదని ఆమె పేర్కొన్నారు. "ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాన్ని సహించేది లేదు. న్యాయమైన రాజకీయ చర్చను మేం స్వాగతిస్తాం. కానీ ఉద్దేశపూర్వక అబద్ధాలపై చట్టం పూర్తిస్థాయిలో కఠినంగా వ్యవహరిస్తుంది" అని మంత్రి అనిత తన పోస్టులో స్పష్టం చేశారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు
# సహకరించాలి



ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం కోరే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు హస్తినలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, రాష్ట్రంలోకి భారీగా పెట్టుబడులను ఆకర్షించేందుకు కేంద్రం అండగా నిలవాలని లోకేశ్ ప్రధానిని కోరారు.ఈ సందర్భంగా, రాష్ట్రంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో కొత్త పరిశ్రమల స్థాపనకు చేయూత ఇవ్వాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే రాష్ట్రానికి సెమీ కండక్టర్ యూనిట్‌ను మంజూరు చేసినందుకు ఆయన ప్రధానమంత్రికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర విద్యా రంగంలో తాము చేపడుతున్న సంస్కరణల గురించి ప్రధానికి వివరించిన లోకేశ్, ఉన్నత విద్యలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కేంద్రం మార్గనిర్దేశం చేయాలని అభ్యర్థించారు.గడిచిన 15 నెలలుగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు కేంద్రం అందిస్తున్న సహకారానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. 'వికసిత్ భారత్ - 2047' లక్ష్య సాధనలో ఆంధ్రప్రదేశ్ కూడా భాగస్వామి అవుతుందని ఆయన స్పష్టం చేశారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా దేశంలోని కోట్లాది మందికి మేలు చేకూర్చినందుకు ప్రధానికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలోని తాజా పరిణామాలను కూడా ఆయన ప్రధానికి వివరించినట్లు సమాచారం.మంత్రి లోకేశ్ విజ్ఞప్తులపై సానుకూలంగా స్పందించిన ప్రధాని మోదీ, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ భేటీ ముగింపులో, 'యోగాంధ్ర' నిర్వహణపై రూపొందించిన కాఫీ టేబుల్ బుక్‌ను లోకేశ్ ప్రధానికి బహుమతిగా అందజేశారు



## ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా?
### -: కవిత

రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు గుప్పించారు. యూరియా గురించి ప్రశ్నిస్తున్న వారిని వేధిస్తున్నారని మండిపడ్డారు. యూరియా కొరతపై ప్రశ్నించడమే నేరమా? అని ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యమంటే వేధింపులు, బెదిరింపులా? అని అడిగారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో యూరియా కొరతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రైతు లక్ష్మణ్ యాదవ్ నిలదీశాడని పోలీసులు ఇంటికి వెళ్లి వేధింపులకు గురిచేశారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకుడు ఫిర్యాదు చేయడమే ఆలస్యం అన్నట్టుగా పోలీసులు చట్టవ్యతిరేక చర్యలకు దిగుతున్నారని విమర్శించారు. ఇలాంటి దారుణాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని అన్నారు. పాలకుల మెప్పుకోసం ప్రజలను ఇబ్బంది పెడితే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందనే విషయం గుర్తు పెట్టుకోవాలని కవిత హెచ్చరించారు.

# ఉపాధ్యాయులు పాత్ర సమాజానికి ఒక దిక్సూచి జింకల సరస్వతి

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 6 (శుభోదయం న్యూస్): ఉపాధ్యాయుల పాత్ర సమాజానికి దిక్సూచి వంటిదని భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళా విభాగం అధ్యక్షురాలు జింకల సరస్వతి అన్నారు ఉపాధ్యాయ దినోత్సవంపురస్కరించుకొని ఐదవ వార్డు సచివాలయం అంబేద్కర్ నగర్ లో శుక్రవారం భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో సావిత్రి బాయ్ పూలే చిత్రపటానికి ఉపాధ్యాయులు మురళీమోహన్ పూలమాల వేస్తూ సమావేశాన్ని అధ్యక్షత వహించారు మహిళా విభాగ అధ్యక్షురాలు జింకల సరస్వతి మాట్లాడుతూ శ్రీమతి సావిత్రిబాయి పూలే (1831 %- 1897)
%సావిత్రిబాయి పూలే గారు భారతదేశపు మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళా విద్యా ప్రబోధకురాలు, సామాజిక సంస్కర్త. ఆమెను “భారత మహిళా విద్యా పితామహి” అని కూడా పిలుస్తారు. జీవితం జననం: జనవరి 3, 1831మహారాష్ట్ర రాష్ట్రంలోని సాతారా జిల్లాలోని నాయగావ్‌లో. భర్త: జ్యోతిరావు పూలే (మహాన సామాజిక సంస్కర్త). చిన్న వయసులోనే పెళ్లి అయినా, జ్యోతిరావు సహకారంతో చదువుకున్నారు. సావిత్రిబాయి కృషి మహిళల విద్య1848లో పూణేలో తొలి బాలికల పాఠశాల ప్రారంభించారు. అనంతరం సావిత్రిబాయి పూలే మహిళా హక్కుల సమితి అధ్యక్షురాలు తోక భారతి మాట్లాడుతూఆ కాలంలో అమ్మాయిలు చదువుకోవడం నిషేధంగా భావించబడేది. కానీ ఆమె ప్రతిబంధకాలను ఎదుర్కొని మొదటి మహిళా టీచర్‌గా పనిచేశారు. సామాజిక సంస్కరణలుశు ద్రులు, దళితులు చదవకూడదనే కట్టుబాట్లను ధిక్కరించారు. మహిళలు, విధవరాలు, దళితుల కోసం పాఠశాలలు, వసతి గృహాలు ఏర్పాటు చేశారు. సతి ప్రథ, బాల్యవివాహం, కుల వివక్ష వంటి చెడు ఆచారాలపై పోరాటం చేశారు. మహిళా హక్కులు విధవలు పునర్వివాహం చేసుకోవచ్చని సమాజానికి చాటి చెప్పారు. దళిత మహిళలకు విద్యా హక్కు కల్పించడానికి కృషి చేశారు. రచన కవిత్వం, వ్యాసాల ద్వారా సమాజంలో అవగాహన కలిగించారు. ఆమె కవితల్లో సమానత్వం, విద్య, మహిళా సాధికారత ప్రధానాంశాలు. సావిత్రిబాయి పూలే గౌరవం:- భారతదేశంలో మొదటి మహిళా విద్యావేత్తగా నిలిచారు. పూణేలోని విశ్వవిద్యాలయానికి ఆమె పేరుపెట్టి “సావిత్రిబాయి పూలే పుణే యూనివర్సిటీ” అని నామకరణం చేశారు. ఆమె జన్మదినాన్ని జాతీయ మహిళా దినోత్సవం (జనవరి 3) గా జరుపుకుంటారు.



సావిత్రిబాయి పూలే గారు అణగారిన వర్గాలకు, ముఖ్యంగా మహిళలకు, విద్యా హక్కు కల్పించి సమాజ మార్పుకు దారితీశారు. ఆమె ధైర్యం, విద్యపై విశ్వాసం నేటికీ మనకు స్ఫూర్తినిస్తోంది కనుక ఉపాధ్యాయుని వేక్షంలో వచ్చిన చిన్నారి తనుజ కి భారత రాజ్యాంగం తరపున భారత రాజ్యాంగ పీఠికను బహూకరించి సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమానికి ఐదో వార్డ్ కన్వీనర్ రామాంజనేయులు జింకల మంజువాణి రాజేంద్రనగర్ 12వ వార్డు కన్వీనర్ విజయ కుమారి తిలక్ నగర్ కన్వీనర్ షాజది బేగం మరియు తలారి ఆనంద్ రాజు తదితర కాలనీవాసులు పాల్గొనడం జరిగినది.

# డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ 137వ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుక కార్యక్రమం

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్): బద్వేలు పట్టణం లోగల సృజన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు మాజీ భారత రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ 137 వ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల కార్యక్రమం కరస్పాండెంట్ పాలేటి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యాన శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ప్రారంభించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థుల కోలాటం అందరినీ అలరించింది. అనంతరం కోస్ట్ గార్డ్ గా పనిచేస్తూ పాకిస్తాన్ సైన్యం చేతిలో బందీలుగా వున్న భారత 7 మంది జాలర్లను చాకచక్యంగా,సాహసోపేతంగా, ప్రాణాలకు తెగించి విడిపించుకొచ్చి సి.జి.సి భారత అవార్డుకు ఎంపికైన కలసపాడు మండల కొండపేట గ్రామానికి చెందిన పాలకొలను రమణారెడ్డితో పట్టణం లో వున్న అమరవీరుల సైనిక స్థూపానికి మరియు పూలే,సావిత్రి బాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేయించి,అనంతరం సృజన్ హైస్కూల్ లో బద్వేలు పట్టణ ప్రజాసంఘాలైన పట్టణ అభివృద్ధి సొసైటి, ఆర్యవైశ్య వర్తక సంఘం,పట్టణ ఆవాజ్ కమిటీ, జాతీయ బి.సి సంక్షేమ సంఘం,మాజీ సైనిక ఉద్యోగుల సంక్షేమ సంఘం, ప్రభుత్వ పెన్షనర్ల సంఘ, మత్స్యకారుల సొసైటీ, యస్.సి.యస్.టి మానిటరింగ్ కమిటి నాయకులు అందరూ కలిసి కోస్ట్ గార్డ్ రమణారెడ్డిని దుశ్శాలువా లు పూలమాలలు,రతన్ టాటా మెమోరియల్ మెమెంటోతో ఘనంగా సత్కరించారు. రమణారెడ్డి మాట్లాడుతూ మహనీయులు డా.రాధాకృష్ణన్ జయంతి శుభదినాన నన్ను గొప్పగా సన్మానించిన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా హాజరైన రిటైర్డ్ డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.మార్కారెడ్డి మాట్లాడుతూ రాధాకృష్ణన్ లాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు కృషిచేయాలి అన్నారు. కోస్ట్ గార్డు రమణారెడ్డి అభినందనీయులన్నారు. నిరంతర మహనీయుల ఆశయాల సాధన కొరకు పనిచేస్తున్న సామాజిక సేవకులు,పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాల నిర్మాణ ఛైర్మన్, బద్వేలు గురుమూర్తికి ఈ శుభసందర్భంగా సభలోని వారందరి ఏకగ్రవ ఆమోదంతో “బద్వేలు పూలే”గా నామకరణంతో అభివర్ణించి సన్మానించారు. యం.ఇ.ఓ చెన్నయ్య, కొండపల్లి చిన్న సుబ్బారావు, రత్నం తదితరులు మాట్లాడుతూ రాధాకృష్ణన్



గొప్పతనాన్ని ప్రశంసించి మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన కరస్పాండెంట్ పాలేటి శ్రీనివాసుల్ రెడ్డి అభినందనీయులన్నారు. చివరగా యం.ఇ.ఓ చెన్నయ్య,డాక్టర్ మార్కారెడ్డి,కొండపల్లి చిన్న సుబ్బారావు,జాతి ప్రయోజనాల సాధనకు డిల్లీ వెళ్లి వచ్చిన గురుమూర్తి,యస్.యన్ సుబ్బరాయుడు,యు.వి రమణ మరియు పాఠశాల ఉపాధ్యాయినులందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నానబాల వెంకటేశ్వర్లు,యస్.ఎ సత్తార్, సి.నారాయణ, మాల్యాద్రి,యారవ రమణారెడ్డి,బోలా నారాయణ, ఉపాధ్యాయులు,విద్యార్థులు హాజరయ్యారు.

# సైదాపురంలో ఘనంగా జరిపిన గురుపూజ మహోత్సవం



నెల్లూరు జిల్లా ప్రతినిధి - శ్రీనివాసులు (శుభోదయం న్యూస్): సైదాపురం మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి గురించి వివరించి దేశానికి ఆయన మొదటిసారిగా రాష్ట్రపతి అయిన ఉపాధ్యాయుడు అని ఉపాధ్యాయ వృత్తిని గురు స్థానాన్ని ప్రశంసించి బ్రహ్మ గాను విష్ణు గాను గురువును ఆదిదేవునిగా మరియు సాక్షాత్ పరబ్రహ్మగా కీర్తిస్తారు అని గురువుకున్న స్థానాన్ని ప్రశంసించినారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ఎం. ఇ .ఓ - 1 ఎ. బాల సుబ్రహ్మణ్యం గారు మరియు ఎం.ఇ .ఓ -2 ఇ.సుప్రియ గారి చేతుల మీదుగా 5 మంది స్కూల్ అసిస్టెంట్లకు 10 మంది సెకండ్గ్రేడ్ స్కూల్ టీచర్లకు అవార్డు ను ప్రధానం చేసి ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం.

నంద్యాల రిపోర్టర్/ మోహన్ (శుభోదయం న్యూస్): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు భవిరిశెట్టి శ్రీకాంత్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు సోమేసుల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులుఎమ్ .ఎమ్.సి.సుబ్బారెడ్డి, లెక్చరర్ డాక్టర్ కె.సురేష్, బి. కోడూరు తెలుగు పండితులు రామసుబ్బారెడ్డి, గురు రాజా స్కూల్ గణిత అధ్యాపకులు తులసి నారాయణమూర్తి లకు లయన్స్ క్లబ్ ఉపాధ్యాయ దినోత్సవ పురస్కారాలను శాలువా, పూల మాల,తలపాగా, జ్ఞాపిక లతో ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఎ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ , సూరన సారస్వత సంఘం అధ్యక్షులు డాక్టర్ గెలివి సహదేవుడు, శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ మౌలాలి రెడ్డి విశిష్ట అతిధులుగా పాల్గొని మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ జీవిత విశేషాలను,ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని వివరించారు. దేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉన్నదని,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దితే దేశ భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుంది అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదన్నారు. గురువుకు ఉన్నత స్థానం కల్పించిన భారతీయ సంస్కృతి ఔన్నత్యం గొప్పదన్నారు. విద్యార్థులు తమకు విద్యను నేర్పి, జీవితానికి మార్గదర్శకులుగా నిలిచిన గురువులను జీవితాంతం గుర్తించుకోవాలని అన్నారు. పురస్కార్ గ్రహీతలు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. తాము మరింత మెరుగైన ఉపాధ్యాయ సేవలు అందించడానికి ఈ పురస్కారం ప్రోత్సాహం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ రీజియన్ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, జిల్లా చైర్మన్, ఈ కార్యక్రమానికి సహకరించిన భవిరిశెట్టి శ్రీకాంత్, నంద్యాల లయన్స్ క్లబ్ కార్యదర్శి తాతి రెడ్డి భాస్కర రెడ్డి, కోశాధికారి అమిదేల జనార్ధన్, సభ్యులు యూసుఫ్ , మేడం చంద్రశేఖర్ ,గురు రాజా పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్తదానంతో ప్రాణదానం మానవత్వానికి నిదర్శనం -టూ టౌన్ సీఐ ఏపీ మస్తాన్

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 6 (శుభోదయం న్యూస్) : రక్తదానంతో ప్రాణదానం ఇది మానవత్వానికి నిదర్శనం టూటౌన్ సీఐ ఏపీ మస్తాన్ అన్నారు శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్దా మిలాద్ నబి పండగ సందర్భంగా రెడ్ డ్రాప్ వ్యవస్థాపకుడు రహిమాన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐ ఏపీ మస్తాన్ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడితే అది ఎంతో పుణ్య కార్యమని పేర్కొన్నారు సకాలంలో రక్త దానం చేస్తే ప్రాణాపాస్థితిలో ఉండేవారు బ్రతికే అవకాశాలు చాలా ఉన్నాయి అని ఆయన అన్నారు రక్తదానం చేసిన వారికి ఆయన బహుమతులను అందజేశారు ఈ కార్యక్రమంలో రెడ్ డ్రాప్ వ్యవస్థాపకుడు రహిమాన్ పాల్గొన్నారు



## లక్ష్య సాధన తో ముందుకు వెళ్లాలి : ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):
ఏలూరు జిల్లా ధర్మాజీ గూడెంలో అనన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూఉన్నతమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి. సరైన లక్ష్యాన్ని ఎన్నుకోవాలి అది సాగించే దిశగా ప్రయాణం ఉండాలి. నిబద్ధతతో, క్రమశిక్షణతో, పాజిటివ్ ఆటిట్యూడ్ తో ముందుకు సాగినప్పుడు లక్ష్య సాధన సునాయాసం అవుతుంది. ఉన్నత ఆశయాలతో ముందుకు సాగినప్పుడు విజయం వరించడం తథ్యం,సమాజంలో భాద్యత గల యువతను తయారు చేసే శిల్పులు ఉపాధ్యాయులని, వారిని ఎల్లపుడు గౌరవించాలని, ఈ సందర్బంగా ఉపాధ్యాయులకూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేసారు, అనన్య పాఠశాల విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి,ఈ కార్యక్రమం లో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, అనన్య విద్యాసంస్థల డైరెక్టర్ బొల్లిన రాంబాబు, కరెస్పాండంట్ సీత రత్నకుమారి, అడ్మినిస్ట్రేషన్ వింగ్ ఓబిళ్లనేని పుల్లారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పెన్షనర్స్ కార్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

గుంతకల్లు ప్రతినిధి - పల్లె రామాంజనేయులు సెప్టెంబర్ 6 (శుభోదయం న్యూస్) : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్గుంతకల్లు నందు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశమునకు శ్రీ. ఆర్. విశ్వనాథ్ అధ్యక్షత వహించి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విశ్రాంత ఉద్యోగులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయులు శ్రీ. రంగనాయకు మరియు ఇటీవల పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు శ్రీమతి. జి. సుచేతకుమారి, ప్రధానోపాధ్యాయులు, శ్రీమతి.. శోభా, శ్రీమతి. పద్మావతి, శ్రీరాములు, పదవి విరమణ పొందిన సీనియర్ ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, చెన్నకేశ్వవులు, జానకిరాముడును సత్కరించారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ. ఈ. ఓ. రాముడు మరియు ప్రధాన కార్యదర్శి శ్రీ. పి. రామారావు నిర్వహించి నారు. శ్రీ. హనుమంతు, కృష్ణమూర్తి, రామకృష్ణ, కుమారి. చంద్రకళ, రెడ్డి కుమారి, అనురాధ, విజయలక్ష్మి, సుజాత శ్రీ. కొండయ్య విశ్రాంత ఎంపీడీవో శ్రీ. వి. రామభూషణ రాజు, విశ్రాంత. ఏటిఓతదితరులు హాజరు అయినారు.



## రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన రమణారెడ్డి...

బద్వేల్ నియోజకవర్గం రిపోర్టర్ శివారెడ్డి (శుభోదయం న్యూస్ ): ఈరోజు జాతీయ ఉపాధ్యాయ య దినోత్సవ సందర్భంగా. కృష్ణ శారద డిగ్రీ కళాశాల నందు కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జున రెడ్డి చైర్మన్ దేశాయి మార్కా రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం చ్. ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన. కలసపాడు మండలంలో. కన్నం వారి పల్లెలో పనిచేస్తున్న రమణారెడ్డి మరియు పోరుమామిళ్ల మండలం రామేశ్వరంలో పనిచేస్తున్న రామచంద్రారెడ్డి మరియు ఇటీవల ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము. సి.జి.సి .అవార్డు ప్రకటించడం జరిగింది. అందులకు మన తెలుగు వానిగా. మన ప్రాంతపు వాసిగా. పాలకొలను రమణారెడ్డి గారి ని .మరియు కళాశాల లో పనిచే స్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ సందర్భంగా. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు పొందిన రమణ రెడ్డి 26 సంవత్సరాలు కవలకుంట్ల. పులివీడు. ఉప్పలూరు. పిట్టిగుంట్ల. కన్నవారిపల్లి. లో తనదైన శైలి లో పాఠశాల ల ను . ప్రత్యేక గుర్తింపు తెచ్చి ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులను. మెరిట్ స్టూడెంట్ గ తీర్చిదిద్దారని అన్నారు. పాలకొలను రామచంద్ర రెడ్డి గారు 15 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా వివిధ ప్రాంతా ల్లో పనిచేస్తూ ఇప్పుడు రామేశ్వరంలో పనిచే స్తున్నారు .ఈయన ఎక్కడ పని చేసిన మంచి గుర్తింపు తెచ్చుకుంటున్నారని అన్నారు. ఇటీవల తెలుగు తేజ పాలకొలను రమణారెడ్డి నావికాదళంలో. పోస్ట్ గార్డెన్ గా పనిచేస్తూ తన ప్రాణాలను తెగించి ఏడు మంది భారత్ జాలలను. పాకిస్తాన్ చర నుండి విముక్తి. చేసినందుకు రాష్ట్రపతి అవార్డు పొందారు అని అన్నారు. ఆ తర్వాత కళాశాల లో ఉపాధ్యాయులు గా పని చేస్తున్న వారిని . విద్యార్థిని విద్యార్థులు ఘనంగా శాలువా పూల తో సన్మానించడం జరిగింది.



# కావలి జడ్పీ హైస్కూల్‌కు పూర్వ వైభవాన్ని తీసుకొని వస్తాము

## -కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

(శుభోదయం న్యూస్) కావలి:
తల్లి జన్మనిస్తే, తండ్రి నడకనేర్పితే,గురువు జీవితాన్నితీర్చిదిద్దుతాడని , ఈ సృష్టిలో గురువుస్థానమే అత్యున్నతమని, గురువుని పూజించడంఅనేది ముల్లోకాలప్రదక్షణతోసమానమని కావలిఎమ్మెల్యే దగుమాటివెంకట క్రిష్ణారెడ్డితెలిపారు. కావలి పట్టణంలోనిఎంపీడీవో కార్యాలయంలో శు క్రవారం ఉపాధ్యాయదినోత్సవవేడుకలు ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనఎమ్మెల్యే ఉపాధ్యాయుల ప్రాధాన్యతనువివరిస్తూ విశేషంగా మాట్లాడారు. ముందుగాసర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసినివాళులు అర్పించారు. ఉపాధ్యాయుడు ఏస్థాయికి ఎదగగలడో డాక్టర్ సర్వేపల్లిరాధాకృష్ణజీవితం తార్కాణమన్నారు. ఆయన ఉపాధ్యాయవృత్తి నుంచి ప్రారంభించి దేశఉపరాష్ట్రపతి పదవులనుఅలంకరించారన్నారు. అందుకే 1962 నుంచి ఆయన జయంతినిజాతీయఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నామని ఎమ్మెల్యే అన్నారు. తానుకూడా ఉపాధ్యాయవృత్తితోనే జీవితాన్ని ప్రారంభించానని ఎమ్మెల్యేగుర్తు చేసుకున్నారు. కావలి జె.బి. కాలేజీలో లెక్చరర్‌గాపనిచేసిన రోజులుమరువలేనివన్నారు. విద్యార్థులమనసులను గెలుచుకోవడానికి ఉపాధ్యాయుని వాక్చాతుర్యం, ప్రవర్తన, క్రమశిక్షణ, నవ్వు అన్నీ కలగలవాలని, అప్పుడుమాత్రమే ఆయన బోధించినపాఠాలు విద్యార్థుల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. కావలి జడ్పీ హై స్కూల్‌కి దాదాపు 100 సంవత్సరాల చరిత్ర ఉందని, దానినిమోడల్ స్కూల్‌గా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్‌తో చర్చించి, నిధులను సమీకరించే ప్రక్రియలోఉన్నామని చెప్పారు. గర్ల్స్ హై స్కూల్, బాయ్స్ హై స్కూల్‌లో చెరో 1200 మందివిద్యార్థులుచదువుకునే విధంగా తరగతిగదులు, ఆధునిక సౌకర్యాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. ఇప్పటికేదాతల సహకారంతో నిధులసమీకరణకు చర్యలుప్రారంభించామని వివరించారు. ఉపాధ్యాయులు లక్షలాదిమంది జీవితాలను తీర్చిదిద్దగలరని, చెడిపోయే వ్యక్తిని సక్రమమార్గంలో నడిపించేదిగురువేనని, అందుకే ఉపాధ్యాయవృత్తి సమాజంలో అత్యున్నతమైనదనిఅన్నారు. రాబోయేరోజుల్లో విద్యా విధానంలో మరిన్నిమార్పులు తీసుకొచ్చేందుకు రాష్ట్రప్రభుత్వంకృషి చేస్తుందని ఆయనతెలిపారు. ప్రతి సంవత్సరం నియోజకవర్గ స్థాయిలో ఉపాధ్యాయదినోత్సవం నిర్వహించాలని ఉపాధ్యాయుల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేయాలనిసూచిస్తూ, వాటికి అయ్యేఖర్చుమొత్తాన్ని తానేభరించేందుకు సిద్ధమని



ఎమ్మెల్యే ప్రకటించారు. గురుదక్షిణగా ఇదినాకర్తవ్యమని భావిస్తున్నాని, మీఅందరితోకలిసి విద్యా రంగాన్నిఅభివృద్ధి చేస్తానన్నారు. ఎమ్మెల్యేగాకాక, గురువుగా మీవెనకనడవడానికి ఎప్పుడూసిద్ధంగాఉంటానని అన్నారు. ఈసందర్భంగాఉత్తమఉపాధ్యాయులనుసత్కరించారు. పై కార్యక్రమంలో మండలవిద్యాశాఖ అధికారులు బండిగోవిందయ్య, వెంకటసుబ్బయ్య, కావలి ఏ.ఎం.సి చైర్మన్ పోతుగంటి అలేఖ్య, ఎంపీడివో శ్రీదేవి, టిటిపి కావలిపట్టణ టీడీపీఅధ్యక్షుడు గుత్తికొండకిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, పొట్లూరు శ్రీనివాసులు, కండ్లకుంట మధుబాబునాయుడు, నాయుడు రాంప్రసాద్, టీచర్స్ యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## సామాన్య వ్యక్తిని ఒక శక్తిగా మార్చగలిగే సామర్థ్యం ఒక్క ఉపాధ్యాయులకు మాత్రమే ఉన్నది

ఏలూరు జిల్లా ప్రతినిధి –ప్రసాద్ (శుభోదయం న్యూస్): ఏలూరు జిల్లా చింతలపూడి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గురుపూజోత్సవ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిం చిన శాసనసభ్యులు ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ విలువ గురించి మరియు నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి ఒక నీతి కథ ద్వారా వివరించారు, ముఖ్యమంత్రివర్యులు విజన్ గురించి, విద్యా శాఖ మంత్రివర్యులు లోకేష్ బాబు ఆలోచనతో విద్యార్థులకు అందించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్ అద్భుత రీతిలో ఉందని కొనియాడారు,
సమాజంలో భాద్యత గల యువతను తయారు చేసే శిల్పలు ఉపాధ్యాయులని, వారిని ఎల్లపుడు గౌరవించాలని, ఈ సందర్భంగా ఉపాధ్యాయులకూ మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేసారు,
ఉపాధ్యాయ విలువల గురించి సందర్భాచితంగా ఉపాధ్యాయులు పాటిన పాటలు అలరించాయి, ఈ కార్యక్రమం లో మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

## డోన్ లో నూతనంగా ప్రారంభించిన యశోద హాస్పిటల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవము మరియు డాక్టర్ సుంకన్న జన్మదిన సందర్భంగా రక్తదాన శిబిరం





నంద్యాల ప్రతినిధి – సుధాకర్ (శుభోదయం న్యూస్): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని, మరియు యశోద హాస్పిటల్ ఎండి డాక్టర్ సుంకన్న జన్మదినం సందర్భంగా యశోద హాస్పిటల్స్ లో ఎన్ ఎస్ యు ఐ నాయకుల ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది..ఈ కార్యక్రమాన్ని డాక్టర్ యశోద మరియు డాక్టర్ సుంకన్న గార్లు ప్రారంభించడం జరిగింది.డోన్ చుట్టుపక్కల గ్రామాల నుంచి యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల ప్రాణాలను కాపాడటం కోసం వారి ఉజ్వల భవిష్యత్తుకు పూల బాటలు వేసే విధంగా భవిష్యత్తులో కూడా వారికి రక్తం అవసరమైనప్పుడు మేముంటామంటూ తెలియజేయడం జరిగింది..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డోన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ మస్తాన్ పాల్గొని రక్తదాన శిబిరంలో పాల్గొన్న వారికి జ్యూస్ మరియు ప్రశంసా పత్రము ఇవ్వడం జరిగింది. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ యు ఐ నాయకులు తెలుగు విజయ్ కుమార్ యువజన నాయకులు సుబ్బు యాదవ్ లు మాట్లాడుతూ తలసీమియా వ్యాధి పిల్లల కొరకు రక్తదాన శిబిరాన్ని ఎంతోమంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తం ఇవ్వడం జరిగినది. రక్తం ఇవ్వడం వలన రక్తం ఇచ్చిన వారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఇలాంటి కార్యక్రమాలకు యువకులు స్వచ్ఛందంగా ఎప్పుడూ ముందుండాలని వారు కోరారు.

# సర్వేపల్లి సేవలు ఎనలేనివి

## -11 మంది ఉపాధ్యాయులను సన్మానించిన మండల విద్యాశాఖాధికారి పి.ఆంజినేయులు

ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ – నారాయణ (శుభోదయం న్యూస్): సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి వన్నె తెచ్చారని,దేశ ప్రథమ పౌరునిగా అంకితభావంతో పనిచేసి దేశ ప్రజల మన్ననలు పొందారని ఎర్రగొండపాలెం మండల విద్యాశాఖాధికారి పి.అంజినేయులు అన్నారు.
శుక్రవారం స్థానిక శివాలయం లో ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ ఆధ్వర్యంలో మాజీ విద్యాకమిటి చైర్మన్ గోళ్ళ వీర వెంకట సుబ్బారావు ఆర్థిక సహకారం తో ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
కార్యక్రమం కు ఎర్రగొండపాలెం ప్రైవేట్ టీచర్స్ అండ్ లెక్చరర్ల యూనియన్ అధ్యక్షులు నానా.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు..
కార్యక్రమం ముందు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధిగా హాజరైన %వీజూ% ఆంజినేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు శ్రమించి విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దుతూ దేశాభివృద్ధికి కృషి చేస్తున్నారని,విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి,అకుంఠిత దీక్షతో పనిచేస్తూ ఉపాధ్యాయులు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు..మారుతున్న కాలంతో పాటు నూతన పద్ధతులు అవలంబిస్తూ విద్యార్థుల చదువు, నడవడికలో మార్పు తేవాలని,అన్నారు.
నేడు ప్రభుత్వం కూడా విద్యాభివృద్ధికి పెద్దఎత్తున నిధులు ఖర్చు పెడుతుందని,మెగా డి.యస్.సి నిర్వహించి వేల మందిని టీచర్లు గా నియమిస్తోందని అన్నారు..
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గోళ్ళ వీర వెంకట సుబ్బారావు ఆర్థిక సహకారం తో 11 మంది ప్రైవేట్ పాఠశాల లో పనిచేసే సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించడం గొప్ప విషయమన్నారు.
గోళ్ళ వీర వెంకట సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావి భారత పౌరులను



తీర్చిదిద్దుతూ, నవ సమాజ నిర్మాణానికి కృషి చేస్తున్నారని అటువంటి గురువులను సత్కరించటం, పూజించడం సంతోషాదాయకమన్నారు.
కార్యక్రమంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ %ఋూఖ% అధ్యక్షులు గుమ్మా రాజయ్య, యూ.టీ.ఎఫ్ నాయకులు పబ్బిశెట్టి రవికుమార్,యమ్. శ్రీనివాసులు, ఏపి.టి.ఎఫ్.నాయకులు శ్రీనివాసులు,విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మస్తాన్ రావు, ప్రభుత్వ ఉపాధ్యాయులు సుభాని,ప్రైవేట్ టీచర్స్ నాయకులు షేక్.అబ్దుల్లా పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కదిరి బాబురావు విద్యాసంస్థలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): కదిరి బాబురావు వ్యవసాయ మరియు ఉద్యాన కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఉపాధ్యాయుడు, భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్ అధ్యాపకులు



కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీన్ వీరన్న గౌడ్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆచరించి చూపిన ఆదర్శాల నుంచి స్ఫూర్తిని పొందుతూ ఎందరో మహానుభావులు ఉపాధ్యాయ వృత్తికి పునరంకితమౌతున్నారని తెలిపారు.పిల్లల్లో విజ్ఞాన జ్యోతులు వెలిగిస్తున్న ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు .అంకితభావంతో పని చేస్తూ ముందుతరాలకు మీరంతా మార్గదర్శులు కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్దులు,తదితరులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా వర్ధంతి సందర్భంగా షేక్ హాజీగౌస్ ఆధ్వర్యంలో స్వీట్స్ పంపిణీ

పామూరు, శుభోదయం న్యూస్: పామూరు పట్టణంలోని ఇరువురు రోడ్ నందు ఉర్దూ పాఠశాల నందు మదర్ తెరిసా గారి వర్ధంతి కార్యక్రమాన్ని షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ మదర్ తెరిసా తన జీవితకాలమంతా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే కాలం చెల్లించారని మదర్ తెరిసా వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి సేవలందించారని నిరుపేద విద్యార్థుల కోసం పలు సేవా సంస్థల ద్వారా అనేక పాఠశాలలు ఏర్పాటు చేసి విద్యార్థిని విద్యార్థుల యొక్క జీవితంలో పెను మార్పులు వచ్చే



విధంగా సేవలందించారని పారిశుద్ధ కార్మికుల పట్ల అయితేనేమి నిరుపేద కుటుంబ పట్ల అనేక సేవలందించి సేవా మూర్తిగా పేరుగాంచారని తెరిసా గారి సేవలను ప్రపంచంలోని అనేక దేశాలు గుర్తించి తెరిసా గారికి అనేక రకాల అవార్డుల తో గౌరవించారని తెరిసా గారు టీచరుగా, ప్రిన్సిపాల్ గా, వైద్యరాలుగా, సేవా మూర్తిగా ప్రపంచంలోని అనేక దేశాల్లో గుర్తింపు పొందిన మాతృమూర్తి అని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కోడిగుంపల నాయబ్ రసూల్, కావేరి రసూల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించిన గంగసాని హుస్సేన్ రెడ్డి వైఎస్ఆర్ సీపీ నాయకులు.



పామూరు మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్): వైఎస్ఆర్ సీపీ పార్టీ నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పామూరు మండలం బోడవాడ గ్రామంలో వైఎస్ఆర్ సీపీ పార్టీ మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్ల విజయ భాస్కర్ రెడ్డి,కో ఆప్షన్ నాయబ్ రసూల్ గారు, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరామ్ శ్రీనివాసులు, బురెడ్డి శ్రీనివాస్ రెడ్డి,గోవిందు కొండారెడ్డి,దొడ్డ నాగభూషణం, దొడ్డ చెంచయ్య, దొడ్డ రమణయ్య, దొడ్డి శ్రీనివాసులు, దొడ్డ యలమంద, దొడ్డ కోటయ్య, దొడ్డ చిన్నకోటయ్య, దొడ్డ వేణుగోపాల్, దొడ్డ నాగేష్,దొడ్డ తిరుపతయ్య, బొడ్డు కోటేశ్వరరావు,బొడ్డు రామకోటి, బొడ్డు యలమందయ్య, దొడ్డ బాలకోటయ్య, దొడ్డ నాగరత్తయ్య, పోతినేని లక్ష్మీనారాయణ, పోతినేని ఆదినారాయణ, పోతినేని పెద్ద నారాయణ,పోతినేని రోశయ్య, ఇగుటూరి రాములు, ఇగుటూరి బాలగోపాల్, ఇగుటూరి దత్తు, ఇగుటూరి బాలకృష్ణ, మొగులూరు మాల్యాద్రి, మొగులూరు వెంకటేశ్వర్లు, మొగులూరు మాల్యాద్రి ,బురెడ్డి వేణుగోపాల్,బురెడ్డి వెంకటేశ్వర్లు,గోవిందు వేణుగోపాల్ బురెడ్డి గోపాల్ రెడ్డి, రోడ్డ దాస్, బాసం వెంకటేశ్వర్లు, ఆవుల నరసింహ, కోయిలగుంట వీరనారాయణ, పోతినేని నవీన్ ,బొడ్డు బాలగోపాల్, దండిబోయిన నవీన్, దండిబోయిన నారాయణ, దండిబోయిన బసవయ్య, గోవిందు రత్తయ్య, దొడ్డు నరసింహ.
మరియు వైఎస్ఆర్ సీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కోడి వెంకటేశ్వర్లు

నెల్లూరు జిల్లా ప్రతినిధి శ్రీనివాసులు (శుభోదయం న్యూస్):ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న రాపూర్ మండలంలోని గోనుపల్లి స్కూల్ అసిస్టెంట్ ( ఆంగ్లం ) ఉపాధ్యాయుడు కోడి వెంకటేశ్వర్లు గారు. రాపూర్ లో ఘనంగా జరిపిన గురు పూజ మహోత్సవం
రాపూరు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి గురించి వివరించి దేశానికి ఆయన మొదటిసారిగా రాష్ట్రపతి అయిన ఉపాధ్యాయుడు అని ఉపాధ్యాయ వృత్తిని గురు స్థానాన్ని ప్రశంసించి బ్రహ్మ గాను విష్ణు గాను గురువును ఆదిదేవునిగా మరియు సాక్షాత్ పరబ్రహ్మగా కీర్తిస్తారు



అని గురువుకున్న స్థానాన్ని ప్రశంసించినారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను ఎం. ఇ .ఓ – 2 జిలాని భాషా గారి చేతుల మీదుగా 8 మంది స్కూల్ అసిస్టెంట్లకు 15 మంది సెకండ్రేడ్ స్కూల్ టీచర్లకు అవార్డు ను ప్రధానం చేసి ప్రశంసా పత్రాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# గోదావరిఖనిలోని సప్తగిరి కాలనీ వెళ్లే దారిలో బీసీ హాస్టల్ దగ్గర కల్వర్టు నిర్మాణం వెంటనే చేపట్టాలని నిరసన కార్యక్రమం

రామగుండం మండలం, రిపోర్టర్– (శుభోదయం న్యూస్): స్థానిక గోదావరిఖని లోని సప్తగిరి కాలనీ కి వెళ్లే దారిలో గల ప్రధాన రహదారి అయినటు వంటి రోడ్డు కు ఇరువైపులా కాల్వ ఉండడం వల్ల ఆ దారి వెంట వెళ్లే ప్రజలు ఆ కల్వర్టు నిర్మించకపోవడం వలన పగలు గానీ, రాత్రి సమయాలలో అటువైపు వెళ్లే సప్తగిరి కాలనీ, బీసీ హాస్టల్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ పిల్లలు, తల్లిదండ్రులు, కాలనీ ప్రజలు ముఖ్యంగా వర్షాకాలంలో వర్షపు నీరు తాకిడికి కాలువ ఇరువైపులా నీరు ప్రవహించునందువలన అందులో పడే అవకాశం ఉంది, మరియు చాలా ప్రమాదకరంగా ఉంది అని సీనియర్ నాయకులు



బత్తిని (కాల్వ)రవి హెచ్చరించారు. కాబట్టి స్థానిక మున్సిపల్ అధికారులు, ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించి కల్వర్టు సమస్య పై త్వరగా యుద్ధ ప్రాతిపాదికంగా కాల్వ నిర్మాణాన్ని వెంటనే



జరిపించాలని కాలనీ ప్రజలు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ముస్కిపేట వినాయకునికి ప్రత్యేక పూజలు చేసిన.... ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్క నాగరాజు

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్,(శుభోదయం న్యూస్), సెప్టెంబరు 05: కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీనగర్ డివిజన్ ముస్కిపేటలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేసిన కూకట్ పల్లి నియోజకవర్గం ఐ.యన్.టి.యు.సి అధ్యక్షులు కర్కనాగరాజు. ఈ కార్యక్రమంలో ఐలయ్య యాదవ్, మల్లేష్ యాదవ్, కేబుల్ శ్రీనివాస్, మల్లేష్, ఎల్లేష్, కర్కలోహిత్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ పెంట్ హౌస్ నిర్మాణంపై అపార్ట్మెంట్ అసోసియేషన్ ఆగ్రహం



శేరిలింగంపల్లి, నియోజకవర్గం ప్రతినిధి – హేమా ప్రియ (శుభోదయం న్యూస్):నగరంలోని సాయి గణేష్ టవర్ జి ఎల్ ఆర్ కాలనీ నిజాంపేట్ ప్రాంతంలో ఒక బిల్డింగ్‌పై యజమాని అనుమతులు లేకుండా అక్రమంగా పెంట్ హౌస్ నిర్మించడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వివరాల ప్రకారం, ఇప్పటికే ఐదు అంతస్తులు కలిగిన ఈ భవనంపై ఎటువంటి జి హెచ్ ఎంసీ అనుమతులు లేకుండా అదనంగా పెంట్ హౌస్ నిర్మాణం చేపట్టారు. దీని వల్ల భవనం బరువు పెరగడంతో పాటు భద్రతా సమస్యలు తలెత్తే అవకాశముందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

స్థానిక నివాసులు మాట్లాడుతూ "టెర్రస్ అందరికీ సామూహిక ప్రదేశం. అయితే, యజమాని అనుమతి లేకుండా అక్రమంగా నిర్మాణం చేసి మన హక్కులను ఉల్లంఘిస్తున్నారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.




ఇకపోతే, మునిసిపల్ అధికారులు ఈ విషయంపై స్పందిస్తూ, నిర్మాణం అక్రమమని నిర్ధారణ అయ్యిన వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. అక్రమ నిర్మాణాలపై ఇప్పటికే పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో, సంబంధిత అధికారుల నిర్లక్ష్యం పట్ల ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు జి. సుబ్బరాజు వ్యక్తి ఇందుకు కారణం అని అతని పై తగు చర్యలు తీసుకోవలసిందిగా స్థానికులు కోరుచున్నారు.

# మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### -ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు అందజేసిన - ఎమ్మెల్యే

జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రం స్థానిక ఎంపీడీవో సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎమ్మెల్యే మొదటగా డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి



పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయుల సేవలను గుర్తించి, వారిని సమాజానికి మార్గదర్శకులుగా, భవిష్యత్ తరాలకు మార్గనిర్దేశకులుగా అభివర్ణించారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందజేస్తూ ఉపాధ్యాయులకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఉపాధ్యాయులు అందించే నిస్వార్థ సేవలను సమాజం ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం %-% "విద్య అనేది ఒక దీపంలాంటిది, ఆ దీపాన్ని వెలిగించే వాడు ఉపాధ్యాయుడు. విద్య లేకుండా సమాజం ముందుకు సాగలేదు,విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అప్రతిమం" అన్నారు. ఎమ్మెల్యే బాలరాజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనపై తన ప్రాధాన్యతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.వోలు శ్రీనివాస్, బుచ్చయ్య, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, కూటమి నాయకులు గుడెల్లి లక్ష్మణరావు, పద్దం వెంకటకృష్ణ, జయవరపు శ్రీరామ్ మూర్తి, పిన్నమనేని మధు, కోలా మధు, పిన్నమనేని సతీష్, చామన శేఖర్, కొట్టె శాంతికుమార్ తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి నాయకులు



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 5:- భారత ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో జీఎస్టి తగ్గింపు నిర్ణయం తీసుకోవడం హర్షిస్తూ రామాయంపేట మండల బిజెపి అధ్యక్షులు నవీన్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ చౌరస్తాలో ఉన్న అంబేద్కర్ సర్కిల్ వద్ద బిజెపి నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ జీఎస్టి తగ్గింపు పేద మధ్యతరగతి కుటుంబాలకు నిత్యవసరాలు వైద్య విద్య మరియు రైతులకు ఆటోమొబైల్స్ మరియు జీవిత బీమా తదితర వినియోగంపై తగ్గించడం దసరా దీపావళి కానుకగా ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని చెప్పడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్ ఉపాధ్యక్షులు లక్ష్మణ్,శ్యామ్ చారి యువమోర్చా అధ్యక్షులు శేఖర్ కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగయ్య కాసుల స్వామి భూత్ అధ్యక్షులు రమేష్ శ్యామ్ చారి కిసాన్ మోర్చా అధ్యక్షులు సంగయ్య యువ మోర్చా నాయకులు శేఖర్ భూత్ అధ్యక్షులు రమేష్ కటికే కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# రామాయంపేటలో ఘనంగా సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 5:- మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు డా.సర్వేపల్లి రాధాకృషన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.రమ జిల్లా ఉత్తను ప్రధానోపాధ్యాయురాలిగా ఎంపికైనందున ఉపాధ్యాయలందరూ తనను అభినందిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు.శిథిలావస్థలో ఉన్న




పాఠశాలను వదిలి అద్దె భవనంలో పాఠశాల కొనసాగుతున్న సమయంలో రమ ఎంతో శ్రమకోర్చి పాఠశాలను నూతన భవనంలా మార్చి సైన్స్ ల్యాబ్ గ్రంథాలయం విద్యార్థులకు టాయిలెట్స్ వంటి సదుపాయాలను కల్పించారని ఉపాధ్యాయులు అభినందించారు.అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయలకు వివిధ రకాల పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమ,ఉపాధ్యాయులు రాధిక కవిత రజిత,రిచిక మధురిక,సత్యవతి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# టిడిపిలో వర్గ పోరు...?

### టిడిపి గ్రామ కమిటీ నుండి రాజీనామా చేసిన తెలుగు తమ్ముళ్లు



జీలుగుమిల్లి, (శుభోదయం న్యూస్): మండలంలోని పి రాజు వరం టిడిపి గ్రామ కమిటీ నాయకులు శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ ఎన్నుకున్నామన్నారు. అయితే కొంతమంది టీడీపీ కార్యకర్తలు తమ కమిటీని నిలుపుదల చేశారన్నారు. ఈ విషయం పార్టీ పరిశీలకు చెప్పామని, తమ గ్రామానికి వచ్చి కొత్త కమిటీని వేయాలని కోరడం జరిగింది అన్నారు. ఈలోపు తమకు తెలియకుండా తమ పేర్లను ఆన్లైన్ చేశారన్నారు. కనుక తమకు తెలియకుండా తమ పేర్లు ఆన్లైన్ చేసిన దృష్ట్యా ఈ కమిటీ నుండి తప్పుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవటి పవన్, ఉప్పులూరి శ్రీను, జాష్ఠి సత్యనారాయణ, ఆతుకూరి సూరిబాబు, తంగేళ్ల వెంకటరావు, తాటి రాజా, బూరుగుపల్లి రాంప్రసాద్, ఉండవల్లి రమేష్ తదితరులు ఉన్నారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన ముదిరాజ్ నాయకులు

రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 5:- తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కామారెడ్డిలో ముదిరాజ్ నాయకులకు సన్మానం చేయడానికి వెళ్తున్న ఆయనను రామాయంపేట ఆద్య గ్రాండ్ హోటల్ వద్ద పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు పంపడం జరిగిందని,ఆ విషయంలో వెంటనే పార్లమెంటులో తీర్మానం చేసి బీసీలకు రిజర్వేషన్ ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షులు పోచమ్మల గణేష్,ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంభంపాటి విప్లవ్ కుమార్,మండల అధ్యక్షులు సాదుల రాజు, కాంగ్రెస్ రాష్ట్ర ఫిషరీస్ కార్యవర్గ సభ్యులు దండు శివ,రామాయంపేట ముదిరాజ్ యూత్ అధ్యక్షులు చిలుక రమాకాంత్ కార్యవర్గ సభ్యులు చిలుక సాయికృష్ణ,అక్కల నరేందర్ పచ్చంటి రాము,ఎర్రం సత్యం సాదుల మహేష్ సాదుల కనకరాజు నరేష్,పోచమ్మల ప్రశాంత్,పోచమ్మల నవీన్,పోచమ్మల బాలరాజు అజయ్,ప్రభాస్,మెట్టు నవదీపు,రాగి రాజు,దీపక్,పర్షరాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు,అనారోగ్యంతో ఆశ వర్కర్ మృతి

### -రూ.10 లక్షల పరిహారం అందించాలి సిఐటియు డిమాండ్



లరామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 5:- ఆర్థిక ఇబ్బందులతో పాటు అనారోగ్యంతో.ఆశ వర్కర్ మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో జరిగింది.గ్రామానికి చెందిన ఆశ వర్కర్ పుష్ప గత నెల రోజుల క్రితం కాలుకు గాయం కాగా,సరైన చికిత్స అందక తీవ్ర అనారోగ్యం పాలై శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఆధ్యక్షురాలు బాలమణి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందిన ఆశ వర్కర్ పుష్ప కుటుంబానికి పది లక్షల రూపాయల పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పుష్ప మృతి వార్త తెలుసుకున్న ఆమె ఆశ వర్కర్ల యూనియన్ ప్రతినిధులతో కలిసి ఆమె నివాసానికి చేరుకుని మృతురాలికి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి



ధైర్యం చెప్పారు.ఆశా వర్కర్ల యూనియన్ తరపున క్వింటాలు బియ్యం అందజేసి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.అరకోర వేతనాలతో ఆశా వర్కర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి వారికి కనీస వేతనాలు అందించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు పద్మ లక్ష్మి మమత పావని,అనిత, స్వర్ణతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చిర్రి ని మర్యాద పూర్వకంగా కలిసిన ఎస్టీ కమిషన్ సభ్యురాలు తాటి లక్ష్మి

జీలుగుమిల్లి (శుభోదయం న్యూస్): పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుని శుక్రవారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు తాటి లక్ష్మి మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, గిరిజన సమాజ అభ్యున్నతి కోసం కమిషన్ చేపడుతున్న కార్యక్రమాలను అభినందించారు.

పోలవరం నియోజకవర్గంలోని గిరిజన గ్రామాల అభివృద్ధి, విద్య, వైద్యం సదుపాయాలు, ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు.

రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని, తాను కూడా ప్రజా ప్రతినిధిగా గిరిజనుల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తాటి లక్ష్మి ఎమ్మెల్యే బాలరాజు సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.



# నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి

## -మండల ప్రధాన కార్యదర్శి తుర్పాటి మల్లేష్

రేగొండ మండల రిపోర్టర్ మంతన సురేష్, (శుభోదయం న్యూస్) : రేగొండ మండల కేంద్రంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి తుర్పాటి, మల్లేష్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జయశంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు పాల్గొని మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారు పేద ప్రజలకు సుపరిపాలన అందిస్తూ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి భారతదేశం మును బలమైన ఆర్థిక వ్యవస్థగా రూపొందిస్తున్నాడని అందులోభాగంగానే జీఎస్టీ స్లాబ్ లను తగ్గిస్తూ ప్రతి పేద కుటుంబం కు లబ్ధి చేకూర్చేలా గృహ అవసరాలకు నిత్యవసర వస్తువులకు ఎలక్ట్రానిక్ వస్తువులకు జీఎస్టీ పన్ను రాయితీని తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన విషయమని పేద ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మోడీ ప్రభుత్వాన్ని నరేంద్రమోడీని వ్యక్తిగతంగా విమర్శించే ప్రతిపక్ష నాయకులు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలని మోడీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వంలో ప్రజలే అధిపతులుగా ఉంటారని ఇలాంటి విషయాలు తెలుసుకోలేని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఇప్పటికైనా వారి వక్రబుద్ధిని మార్చుకోవాలని తెలంగాణ రాష్ట్రంలో రాబోవు స్థానిక ఎన్నికలలో ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తుందని ప్రజలందరూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి స్థానిక ఎన్నికల ద్వారా బుద్ధి చెబుతారని ముఖ్యముగా పేద ప్రజలు కాయ కష్టం చేసి వారి భవిష్యత్తు తరాలకు ఆర్థికంగా ఉపయోగపడడానికి ఇన్సూరెన్స్ లు



కట్టుకుంటారని వాటి పైన కూడా జీఎస్టీ పనులు లేకుండా చేయడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు మెతుకుపల్లి బుచ్చిరెడ్డి మండల ఉపాధ్యక్షులు ఎర్రబాటి శివకృష్ణ ఎస్టి మోర్చా మండల అధ్యక్షులు కురాకుల మల్లయ్య, బూత్ అధ్యక్షులు అంబటి రాజకుమార్, చల్ల విక్రమ్, మందల రఘు, చక్రపాణి, శేఖర్, తదితరులు పాల్గొనరు.



# తెలంగాణ ఉద్యమకారుడు రవి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

రేగొండ, మండల రిపోర్టర్ మంతెన సురేష్, (శుభోదయం న్యూస్) : తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి జన్మదిన వేడుకల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. శుక్రవారం మండలంలోని రంగయ్యపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని హనుమకొండ లోని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నివాసంలో కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పున్నం రవికి స్వీట్లు తినిపించారు. పున్నం రవికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పూల గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ప్రజలకు సేవలు అందించేలా కృషి చేయాలని పున్నా రవికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పుల్లూరి బాబురావు, పటెం శంకర్, ముదురుకొల్ల తరుణ్, కొమురరాజు భాస్కర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన... నీలం మధు ముదిరాజ్

## -చిట్కుల్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

పటాన్చెరు : (శుభోదయం న్యూస్)



ఎదుటి వారికి విద్య అందించడం ద్వారా తమ విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని నమ్మి నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయుడిగా విద్యను బోధించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.శుక్రవారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చిట్కుల్ ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో సర్వేపల్లితో పాటు సావిత్రి బాయి పూలే, జ్యోతి బాపులే చిత్రపటాలకు పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ భావితరాల భవిష్యత్తుకు విద్యనే పునాది అని నమ్మి ఆచరించిన మహోన్నత వ్యక్తి రాధాకృష్ణ అని కొనియాడారు. ఒక ఉపాధ్యాయుడు తలుచుకుంటే విద్యార్థిని ఎంత ఎత్తుకు తీసుకెళ్ళగలరో తెలుసుకుని ఆచరించిన ఆ మహాపురుషుడు జన్మదినాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. నాలుగు దశాబ్దాలు ఉపాధ్యాయుడిగా విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగించి తత్వ శాస్త్రవేత్తగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా భారత రాష్ట్రపతిగా సేవలందించిన ఘనత ఆయన సొంతమన్నారు.మహనీయులు సర్వేపల్లి, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

జిన్నారం : (శుభోదయం న్యూస్)
బొల్లారం మున్సిపల్ పరిధిలోని పురాణా బస్తీ కాలనీకి చెందిన అహమ్మది కథాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో అహమ్మది కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

# గణేష్ నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించాలి కలెక్టర్ రాహుల్ రాజ్



రామాయంపేట (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 5:- మెదక్ జిల్లా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని సర్వాయి కుంటలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసే ప్రదేశాన్ని శుక్రవారం నాడు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నిమజ్జనం కోసం మున్సిపల్ అధికారులు పోలీసు అధికారులు ప్రజాప్రతినిధులు అన్ని రకాల పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు.గణేష్ నిమజ్జనం శాంతియుతంగా పూర్తి చేయడానికి స్థానిక మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ కు తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు.అదేవిధంగా గణేష్ నిమజ్జనానికి తీసుకెళ్లే వినాయక విగ్రహాల విషయంలో పట్టణ ప్రధాన రహదారులలో పోలీసు అధికారులు చర్యలు తీసుకుని శాంతియుతంగా నిమజ్జనం జరిగే విధంగా పటిష్టంగా చర్యలు తీసుకోవాలన్నారు.సర్వాయి కుంట చెరువులో నిమజ్జనానికి తీసుకొచ్చే వినాయకుల విషయంలో ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకొని తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.మొత్తం మీద మున్సిపాలిటీలో ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా గణేష్ నిమజ్జనాన్ని శాంతియుతంగా నిర్వహించాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు.ఆయన వెంట మండల తహసిల్దార్ రజనీకుమారి మున్సిపల్ కమిషనర్ ఎం దేవేందర్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ సైదయ్య మున్సిపల్ వార్డు అధికారులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కొడప్గల్ :ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు

జుక్కల్ ఆర్ సి ప్రతినిధి సెప్టెంబర్ 5 (శుభోదయం న్యూస్) : ఈద్ మిలాద్ ఉన్ నబీ మహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలను శుక్రవారం కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ లో మైనార్టీ సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని జామా మజీద్ లో మైనార్టీ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా జామ మస్జిద్ ఇమామ్ మాట్లాడుతూ ఈద్ మిలాద్ ఉన్ నబీ ఇది ఇస్లాం మతంలో ఒక ముఖ్యమైన పండుగ ప్రవక్త మహమ్మద్ పుట్టినరోజు జ్ఞాపకార్థం దీనిని ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ఇస్లాం మాసంలోనీ రబ్బిల్ అవ్వల్ నెలలో 12వ రోజున వచ్చే ఈ పండుగ ప్రవక్త బోధించిన శాంతి దయా కరుణ ఐక్యత వంటి గొప్ప విలువలను గుర్తు చేస్తుందని పండుగను కుటుంబ సభ్యులు స్నేహితులు ఆత్మీయులతో పంచుకోవడానికి ప్రవక్త బోధనలు ప్రేమ సహనం శాంతి ధర్మ మార్గంలో నడిపిస్తాయని మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు, మహమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర జీవనశైలి గురించి వివరించారు. ప్రవక్త సర్వ మానవాళి శాంతితో ఉండాలని సందేశం ఇచ్చారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు మహ్మద్ ప్రవర్త చూపిన బాటలోనే నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ ఫారూఖ్ , జామ మస్జిద్ ఇమామ్ అబూ హాసన్,మైనారిటీ కమిటీ సభ్యుడు ఎస్ డి రషీద్ , ఎస్.కె మొహమ్మద్ , ఎస్.కె




ఖాసిం , మహమ్మద్ గౌస్ , అహ్మద్ షా, సయ్యద్ అతిక్ , మహమ్మద్ గౌస్, ఎస్డి పాషా, సంధాని, షేక్ అలీ, కమిటీ సభ్యులు మైనారిటీ సోదరు తదితరులు పాల్గొన్నారు.



# మిలాద్ ఉన్ నబీ పర్వదినంలో పాల్గొన్న గడిల శ్రీకాంత్ గౌడ్

పటాన్చెరు : (శుభోదయం న్యూస్)
పటాన్ చెరు నియోజకవర్గం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని మేర ఇండియా స్వచంధ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై రక్తదానం చేసిన వారిని అభినందిస్తూ వారికి పటాన్ చెరు మాజీ జెడ్పిటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్ సర్టిఫికెట్లను అందజేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రక్తదానం చేయడం వలన ఒక ప్రాణాన్ని కాపాడినవరం అవుతాం అని ఆయన అన్నారు సమాజంలో ప్రజలకు ఉపయోగకరంగా ఉండే ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న మేర ఇండియా సేవ సంస్థ వారిని మరియు కార్యక్రమంలో పాల్గొన్న రక్త దాతలను ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకుడు మేరాజ్ ఖాన్,మేరా ఇండియా సేవా సంస్థ సభ్యులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవంలో పాల్గొన్న మాదిరి పృథ్వీరాజ్

పటాన్చెరు : (శుభోదయం న్యూస్)
టీచర్స్ డే సందర్భంగా పటాన్‌చెరు సెయింట్ జోసెఫ్ పాఠశాలలోఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన ఎండీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి పృథ్వీరాజ్, లయన్స్ క్లబ్ పటాన్చెరువు ప్రెసిడెంట్ ప్రకాష్ రావు.విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమని గుర్తు చేస్తూ, వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుకునే టీచర్స్డే,ఉపాధ్యాయుల త్యాగం,అంకితభావం, సమాజానికి అందిస్తున్న విశేష సేవలను గుర్తు చేస్తుంది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు కేవలం పాఠాలు మాత్రమే కాకుండా జీవన మార్గదర్శకత్వం కూడా అందిస్తున్నారని,ఒక ఉపాధ్యాయుడు తీర్చిదిద్దే శిష్యుడు సమాజంలో మార్పుకు కారకుడవుతాడని పృథ్వీరాజ్ పేర్కొన్నారు.
తరతరాలకు జ్ఞానాన్ని అందిస్తూ, విద్యార్థుల కలలను నిజం చేసే ఉపాధ్యాయులు నిజమైన శిల్పులు అని అభిప్రాయపడ్డారు. ఈ సత్కారం ద్వారా ఉపాధ్యాయుల కృషి పట్ల గౌరవం, కృతజ్ఞతను తెలియజేయడం తో పాటు, సమాజంలో విద్య ప్రాముఖ్యతను మరింతగా చాటిచెప్పినట్టైంది.




# హరీష్‌రావుపై ఆరోపణలు తగవు

## -రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

గుమ్మడిదల: (శుభోదయం న్యూస్)




గుమ్మడిదల బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ మంత్రి హరీష్‌రావుపై చేస్తున్న ఆరోపణలకు అసలు స్థానం లేదని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో హరీష్‌రావు పోషించిన కీలకపాత్రను ఎవ్వరూ మరచిపోలేరని గుర్తుచేశారు. శుక్రవారంనాడు గుమ్మడిదలలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావానికి ముందు జరిగిన ప్రతీ దశలో ఆయన ముందుండి ఉద్యమాన్ని నడిపించారని, తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఎన్నో త్యాగాలు చేశారని చెప్పారు. ప్రజలకు దగ్గరైన నాయకుడిగా హరీష్‌రావు ఎల్లప్పుడూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం కృషి చేశారని గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా రైతుల సమస్యల పరిష్కారం, సాగునీటి ప్రాజెక్టులు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాల రూపకల్పనలో హరీష్‌రావు అహర్నిశలు శ్రమించారని గుర్తు చేశారు. ఇలాంటి నాయకుడిపై తప్పుడు ఆరోపణలు చేయడం సత్యదూరమన్నారు. ఇవి ప్రజలు నమ్మే ప్రశ్నే కాదు అని గట్టిగా అన్నారు. బీఆర్ఎస్ బలపడటానికి, ప్రజల మనసులు గెలుచుకోవడానికి హరీష్‌రావు చేసిన కృషి మరువరానిదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చూపిన దృఢసంకల్పం, ప్రజలతో కలిసిమెలిసి పోరాడిన తీరు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. హరీష్‌రావు లాంటి ఉద్యమ సారథులు ఉండడం బీఆర్ఎస్‌కు గర్వకారణం అని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొందరు చేస్తున్న ఆరోపణలు కేవలం ప్రచారం కోసం మాత్రమే తప్ప తెలంగాణ ప్రజలు నమ్మే స్థితిలో లేరని అన్నారు. కానీ తెలంగాణ ప్రజలు వాస్తవాన్ని గ్రహిస్తారని ఇది ప్రజలు వచ్చే ఎన్నికలలో గట్టిగా బుద్ధి చెప్తారని చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నిమజ్జనం

మంగపేట,మండల రిపోర్టర్– తులసి( శుభోదయం న్యూస్ ):మండలంలోని పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం వైభవంగా జరిగింది.ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామం లో కొస వాడ, అంబేద్కర్ సెంటర్, రామాలయం వీధి, కాలనీ అంజనేయ స్వామీ వీధి ,పెద్ద చేరువు దగ్గర ఉన్న ముత్యాలమ్మా గుడి వీధుల్లో ట్రాక్టర్ వాహనాలపై విగ్రహాలను కొలువుంచి వీధుల గుండా వినాయకుడులను డప్పుచప్పులతో వైభావంగా ఊరేగించారు. ఊరేగింపు లో మహిళా లు పిల్లలు, పెద్దలు డ్యాన్సులు సేశారు. మండలం లోని వివిధ గ్రామాల్లో విగ్రహాలను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు.ఈ సందర్బంగా అన్న ప్రసాద సమర్పణ కార్యక్రమాలు నిర్వహించరు.భక్తులు రంగుల జల్లుకుంటూ టపాకాయలు కాలుస్తూ ఉత్సాహంగా నిమజ్జనం వేడుకల్లో పాల్గొన్నారు.



# గణనాధుని దర్శించుకున్న గద్వాల పట్టణ మరియు రూరల్ ఎస్.ఐ

## -కళ్యాణ్ కుమార్, సిహెచ్. శ్రీకాంత్

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : గద్వాల పట్టణ కేంద్రంలోని 30వ వార్డు సుంకులమ్మ మెట్టు యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలోని వినాయకుడికి ప్రత్యేక పూజాలు చేసి దర్శించుకున్నారు. అనంతరం పట్టణ ఎస్.ఐ కళ్యాణ్ కుమార్ రిని మరియు గద్వాల రూరల్ ఎస్.ఐ సిహెచ్ శ్రీకాంత్ గారిని శాలువా, పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల నరేష్, రంగన్న, పవన్ సత్యం వీరేందర్ మనోహర్ శ్రీకాంత్ సందీప్ శివ మరియు 30వ ,వార్డు యువకులు తదితరులు ఉన్నారు



# తాటికుంటి రిజర్వాయర్లో ప్రమాదవశాత్తు మృతి చెందిన కుటుంబ సభ్యులకు చిన్నారుల ఆర్థిక సహాయం అందజేసి వైద్యులు



గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన రాముడు,సంధ్య దంపతులు మొన్న తాటికుంట రిజర్వాయర్లో చేపలు వేటకు వెల్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో డాక్టర్ హర్ష వర్ధన్ గ్రామస్తులు మరియు కుటుంబ సభ్యులు,చిన్నారుల లక్కీ ,చైతన్య 20 వేలు రూపాయలు చెక్కులను ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో కూడా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి చక్రధర్ రెడ్డి, గోవిందు, నాగేంద్ర యాదవ్, జనార్ధన్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన..కొండాపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సి నరేష్

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్): శనివారం పుట్టినరోజు జరుపుకుంటున్న జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ కి పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసిన కొండాపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సి.నరేష్ ఈ సందర్భంగా.కొండాపురం కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సి నరేష్ మాట్లాడుతూ నవతరం నాయకురాలు, ప్రజల మనసులు గెలుచుకున్న జన హృదయ నేత, జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ .హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.భవిష్యత్తులో మీ నాయకత్వంలో గద్వాల్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలని, మీకు ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. శు క్రవారం ఒక్క ప్రకటనలు తెలిపారు...!!





# ఎల్లయ్య గారి మరణం కార్మిక రంగానికి తీరని లోటు..

## ఎల్లయ్య పార్తివ దేహానికి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే జిఎంఆర్

అమీన్పూర్ : (శుభోదయం న్యూస్)
కార్మిక నాయకుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఎల్లయ్య గారి మరణం కార్మిక రంగానికి తీరని లోటని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఎల్లయ్య మరణ వార్త తెలిసిన వెంటనే..అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కృష్ణారెడ్డిపేట గ్రామ పరిధిలో గల ఎల్లయ్య నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించారు. బిహెచ్ఎల్ తో పాటు వివిధ పరిశ్రమల్లో కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం తుదికంటూ పోరాడిన మహోన్నత నాయకుడు ఎల్లయ్య అని కొనియాడారు. ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయమని అన్నారు. భగవంతుడు వారి ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బొంతఈదయ్య,మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని బిజెపి స్టేట్ ఎక్స్క్యూటివ్ మెంబర్ సి,ఎన్,రెడ్డి,పరామర్శించి,5,000/ ఐదు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరూరు మాజీ సర్పంచ్ జినుకలదానయ్య , బొలుగుల భాగ్యమ్మ,బొంత భాస్కర్,శివరాత్రి శ్రీను, ఆలకుంట్ల దయాకర్, బొంత నరసింహ, శివరాత్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరత్న విద్యాలయంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



శుభోదయం న్యూస్ సంగెం : మండలంలోని మొండ్రాయి గ్రామానికి చెందిన శ్రీ రత్న విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ సమావేశానికి అధ్యక్షత వహించిన ట్రస్మ స్టేట్ ఈసీ మెంబర్, జిల్లా ఉపాధ్యక్షులు, కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మచ్చిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వృత్తులలో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని ఎవరు ఏ లక్ష్యానికి చేరాలన్న ఉపాధ్యాయుని కృషి ఎంతో అవసరమవుతుందని తెలిపారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించే ఉపాధ్యాయ దినోత్సవం దేశవ్యాప్తంగా జరుపుకుంటున్న సందర్భంగా ఎంతోమంది ఉపాధ్యాయులు ఆయన జీవితాన్ని స్ఫూర్తిదాయకంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులను దేశానికి ఉపయోగపడే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడానికి ఎంతో మంది ఉపాధ్యాయులు కృషి చేశారని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి నుండి దేశంలో అత్యున్నత పదవి రాష్ట్రపతిని రాష్ట్రపతి పదవి అధిరోహించి ఉపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన రాధాకృష్ణన్ పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకుంటున్నారని విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. అతని అడుగుజాడలలో నడిచి ఉత్తమ పౌరులుగా భవిష్యత్తులో ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరత్న యాజమాన్యం మచ్చిక శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ వనజ, ఉపాధ్యాయినీలు మంజుల, సునీత, మౌనిక, రమ్యశ్రీ, సంధ్య, ప్రవళిక విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శుక్రవారం మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరమండ్ల యాదగిరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా సావిత్రి బాయ్ పూలె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్త ఉపాధ్యాయిని రచయిత్రి ఆమె నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన త్యాగ ధనురాలు అని అన్నారు. ఆమె కులమత బేధాలకు అతీథంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి అని అన్నారు.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల ప్రధాన కార్యదర్శి కాశ మల్లా శేఖర్ బల్లెపు కృష్ణ స్వామి దాసరి లింగస్వామి రాపోలు పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండ పాల యూత్ సభ్యులకు విరాళం అందజేత

## -అందజేసిన డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామ పరిధిలో ఉన్న యూత్ కమిటీలుప్రిన్స్ యూత్, ఫ్రెండ్స్ స్టార్ యూత్,టార్గెట్ యూత్, ముత్యాలమ్మ ఉత్సవ కమిటీ,శ్రీకృష్ణ యూత్,మల్లికార్జున యూత్ అసోసియేషన్,జై భీమ్ యూత్,రామకృష్ణారెడ్డి కాలనీ ఉత్సవ కమిటీ సభ్యులకు సత్తిరెడ్డి సమక్షంలో 5000 రూపాయలు అందజేసినారు మొత్తం ఎనిమిది గణేష్ మండపాలకు సంబంధించిన యూత్ సభ్యులకు ఒక్కొక్క యూత్ సభ్యులకు ఐదు వేల రూపాయలు చొప్పున 40,000 వేల రూపాయలు గణేష్ మండపాల దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి సొంత నిధులు విరాళం యూత్ సభ్యులకు అందజేసినారు.గణేష్ ఉత్సవ కమిటీ యూత్ సభ్యులు మీడియా ద్వారా వాకిటి అనంతరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.వాకిటి అనంతరెడ్డి మీడియాతో మాట్లాడుతూ గ్రామంలోని గణేష్ నిమజ్జనం సందర్భంగా,మంచి వాతావరణం లో గణేష్ నిమజ్జనం చేయాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని,యూత్ సభ్యులు సమన్వయం పాటించాలని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని యూత్ సభ్యులను కోరినారు. విరాళం అందజేసే కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ మాజీ సర్పంచ్ చెమ్మయ్య సత్తిరెడ్డి రెబస్ నరేష్ లక్ష్మణ్ గౌడ్, బుర్ర శ్రీను బుర్ర శ్రీకర్ బుర్ర మల్లేశం అచ్చయ్య పోలేపాక నరసింహ వేముల ఎట్టయ్య నల్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన ఊదరి దశరథ అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.2,25,000 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గరిసె రవి, పల్సం సతీష్ గౌడ్, గోపరాజుపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి, సీనియర్ నాయకులు పాలకూర్ల మల్లేశం,పులగూర్ల లింగారెడ్డి ,కోమటిరెడ్డి మల్లారెడ్డి పుల్లగూర్ల నర్సిరెడ్డి సలిగంజి రామ్ మల్లయ్య, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 25 సంవత్సరాల నుండి గ్రామంలో ఒకే గణనాధుని విగ్రహ ప్రతిష్ట



వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోలిగూడెం గ్రామము మొత్తం ఎంతో అన్యోన్యతగా ఉండి గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వర్తిస్తూ ముందుకు సాగిస్తున్న 500 నుండి 600 మంది జనాభా కలిగిన గ్రామము ప్రజలకు ఎలాంటి ఈర్ష భావాలు లేకుండా ప్రతి వ్యక్తినిగౌరవించుకుంటూ ఈ అన్యోన్యతని ముందుకు సాగిస్తూ నాగ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు.ఈ ఉత్సవ కమిటీ సభ్యులకు మరియు సపోర్టు చేసిన మహిళలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు అదేవిధంగా పిల్లలకు పెద్దవాళ్లకుపురుషులకుప్రత్యేక దేవునికృపఎల్లవేళలాఉంటుంది.కావున ప్రతి సంవత్సరం ఇదే విధంగా అన్యోన్యత దెబ్బతీయకుండా ముందుకు సాగాలని ఆ దేవున్ని విఘ్నేశ్వరుని ప్రార్థిస్తూ, ఆశిస్తున్నాము.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువత అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే సర్పంచ్ ఎలక్షన్, జడ్పిటిసి ఎలక్షన్లలో నడిగడ్డ లో భీమ్ ఆర్మీ పోటీ

**ప్రతి గ్రామంలో పెత్తందారులను, గ్రామ దోపిడీదారులను, ఓడించడానికి, గ్రామ ప్రజలు మోసాలకు గురి కాకుండా యువతను సర్పంచ్ లుగా పోటీ**

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్ (శుభోదయం న్యూస్) : నడిగడ్డలో సామాజిక మార్పుకై భీమ్ ఆర్మీ ముందడుగు వేస్తుంది అందరూ కదిలిరండి భీమ్ ఆర్మీలో చేరండి పోటీ చేయండి సామాజిక మార్పు తీసుకురండి ఈ జోగులాంబ గద్వాల జిల్లా నడిగడ్డలో తరతరాలుగా పెత్తందారుల పెత్తనమే ఉంది కానీ పేద ప్రజల ఎలాంటి ప్రయోజనం లేదు, పేద ప్రజల రక్తాన్ని తాగుతూ వారి ఓటుతో అందలం ఎక్కి వారు బాగు పడుతున్నారే తప్ప మనకు గాని మన ప్రాంతానికి గాని ఎలాంటి అభివృద్ధి లేదు,, వారు వందల కోట్ల రూపాయలు సంపాదిస్తారు మనకు ఓటుకు బిచ్చం వేస్తూ మనలను మోసం చేస్తూ మన ప్రాంతాన్ని రోడ్లు బాగా వేయకుండా ఈ ప్రాంతంలో వైద్యం ప్రజలకు అందించకుండా, నాణ్యమైన విద్య అందించకుండా, పోలీస్ స్టేషన్లో న్యాయం అందకుండా చేయడం, పేద ప్రజలకు చేస్తున్నారు, ఇకపై బీసీ ఎస్సి, ఎస్టీ ప్రజలు మన ఓటు మనమే వేసుకోవాలి ప్రజలారా కదిలిరండి చైతన్యం కండి ఓటు అమ్ముకోవడం అంటే మన తల్లిని తండ్రిని మన చెల్లిని అమ్ముకున్నట్టునే ఈ దోపిడిదారుల ఓడించడానికి సంకల్పం తీసుకోండి భీమ్ ఆర్మీలో చేరండి పాలకులు అవ్వండి నడిగడ్డల సామాజిక మార్పు తీసుకువద్దాం... జై భీమ్.. మీ భీమ్ ఆర్మీ %ఝశ్రీశ్రీ% : మాచర్ల ప్రకాష్ 8317652776



పుట్ట ప్రసాద్..86391 27404
వినయ్ 63045 53704
మోజెష్: ౦91 99080 47156

# సెప్టెంబర్ 7న కాంట్రాక్టు కార్మికుల సదస్సును విజయవంతం చేయండి

## -పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మిక సంఘం ( ఐ ఎఫ్ టి యు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్

రామగుండం మండలం, రిపోర్టర్- (శుభోదయం న్యూస్): ఎన్ టి పి సి టౌన్ షిప్ లో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (ఐ ఎఫ్ టి యు) ఆధ్వర్యంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం(ఐ ఎఫ్ టీ యు) జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుక శంకర్ పాల్గొని మాట్లాడుతూ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు అమలు చేయాలని,8. గంటల పని దినాన్ని కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.దేశంలో 24 విద్యుత్ కంపెనీలు ఉన్నాయని వాటిలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హక్కులు సౌకర్యాలు ఉద్యోగ భద్రత ఇతర చట్టబద్ధ హక్కులు అమలు చేయాలన్నారు. అలాగే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం వెంటనే అమలు చేయాలన్నారు.ఈ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగు ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సదస్సును అన్ని రంగాల కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపు నిచ్చారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పీ సీ కే ఎస్.(ఐ ఎఫ్ టి యు)జిల్లా నాయకులు పుట్ట స్వామి, గుండు రాజయ్య, దుర్గం రవీందర్, ఓ సుధాకర్,డి నర్సయ్య, డి. సత్యం, చిరంజీవి, రాయ మల్లమ్మ, పద్మ, కవిత, ఓదెమ్మ ,సంధ్య, శంకరమ్మ, భాగ్య, స్వరూప, సూరమ్మ, కనకమ్మ. తదితరులు పాల్గొన్నారు.



# టెక్నాలజీని ఉపయోగించి ఏనుగుల కట్టడికి చర్యలు

**త్వరలో 50 హెక్టార్లలో కార్యరూపందాల్చనున్న ఎకోటూరిజం ప్రాజెక్టు**

**రాష్ట్రంలోనే కుంకీ ప్రాజెక్టు చాలా ప్రతిష్టాత్మకమైనది-పర్యావరణ పరిరక్షణ... జంతు సంరక్షణకు కృషి**

**ఏనుగుల దాడులతో నష్టపోయిన 80 మంది బాధితులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా రూ. 12.77 లక్షల పరిహారపు చెక్కుల పంపిణి**

పలమనేరు, సెప్టెంబర్, 5 (
ఏనుగుల దాడుల నుంచి పంట మరియు ప్రాణ నష్టాల నివారణకు ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడాదిలోనే కుంకీ ఏనుగుల ప్రాజెక్టు తీసుకురావడం జరిగిందన్నారు. త్వరలో టెక్నాలజీతో పాటు కుంకీల ద్వారా పూర్తిగా ఏనుగుల దాడులను నివారించనున్నామన్నారు. రైతుల పంటలకు నష్టం జరగకుండా ఏనుగుల కదలికలను గుర్తించే విధంగా చిప్ ల ఏర్పాటుతో పాటు,హ్యాంగింగ్ సోలార్ ఫెన్సింగ్, కుంకీ ఏనుగుల ద్వారా కట్టడి చేయనున్నామని వివరించారు. ఇంకా కుంకీ ఏనుగుల ప్రాజెక్టుకు ఎదురుగా 50 హెక్టార్లలో ఎకో టూరిజం ప్రాజెక్టు త్వరలో కార్యరూపం దాల్చనుందని దీంతో ఆదాయం పెరగడంతో పాటు ఉపాధి అవకాశాలు ఈ ప్రాంత వాసులకు రానున్నాయన్నారు. ఎన్నికల అనంతరం రాష్ట్రంలోనే కుంకి ఏనుగుల ప్రాజెక్టు ప్రతిష్టాత్మకంగా ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఓవైపు రైతులకు మేలు చేసుకుంటూ పర్యావరణ సమతుల్యాన్ని పాటించడమే గాక జంతు సంరక్షణ మరియు వాటి నుంచి దాడులను నివారించుకోవడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.





**పంట, ప్రాణ నష్ట బాధితులకు పరిహారపు చెక్కుల పంపిణీ**

పలమనేరు అటవీ రేంజ్ పరిధిలో ఏనుగుల దాడులతో పంట, ప్రాణ మరియు ఆస్తి నష్టపోయిన 80 మంది బాధితులకు రూ 12.77 లక్షల విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అందులో పంట నష్టపోయిన 78 మందికి రూ. 7, 02,840/, పాడి ఆవు నష్టపోయిన ఓ రైతుకు రూ. 75 వేలు, ప్రాణనష్టం వాటిల్లిన బాధిత కుటుంబీకులకు రూ. 5 లక్షల పరిహారపు చెక్కులను ఆయన అందజేశారు. ఈ కార్యక్రమాలలో సబ్ డి ఎఫ్ వేణుగోపాల్ రెడ్డి ఎఫ్ ఆర్ ఓ నారాయణలతో పాటు ఎఫ్.ఎస్.ఓ లు ఎఫ్.బీ.వోలు మరియు సిబ్బందితో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ, ఆనంద, సోమశేఖర్ గౌడ్, నాగరాజు రెడ్డి, కుట్టి, జనసేన నాయకులు దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల వద్దకు పిల్లల్ని పంపకుండా జాగ్రత్త వహించండి.

**- ప్రభుత్వ విప్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్.**

కుప్పం,సెప్టెంబర్ 05 కృష్ణమ్మ నీటితో నిండుకుండలా ఉన్న పరమ సముద్రం చెరువు వద్దకు పిల్లల్ని పంపకుండా పెద్దలు జాగ్రత్త వహించాలని ప్రభుత్వ విప్, కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సలహా మండలి పొలిటికల్ చైర్మన్ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ కోరారు.శుక్రవారం పరమ సముద్రం చెరువు వద్ద ఆయన మాట్లాడుతూ, నీటితో నిండిన చెరువును చూసేందుకు ప్రజలు వస్తున్నారని, ఈ సందర్భంగా పిల్లలు ఉత్సాహంగా చెరువులో ఈత కొట్టేందుకు దిగుతున్నారు అన్నారు. లోతు తెలియకుండా దిగుతున్నారని అన్నారు. చెరువు లోతుతెలియక పోవడం వల్ల దురదృష్టకర సంఘటనలు జరిగే అవకాశం ఉందన్నారు. పరమ సముద్రం చెరువులో ఒక పిల్లవాడు మిస్ అయ్యాడని, ఆ పిల్లవాడి కోసం అగ్నిమాపక శాఖ ఉద్యోగులు, పోలీసులు వెతుకుతుంన్నారన్నారు. కుప్పం నియోజకవర్గంలో చెరువులలో మట్టి,ఇసుక తొలగింపు చేశారని కనుక ఎక్కడ ఏ మేర లోతు ఉందో తెలియదన్నారు. శ్రీశైలం నుండి హంద్రీనీవా కాలువ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో అన్ని చెరువులు నింపే కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. కనుక చెరువుల సమీప గ్రామాల ప్రజలు, కాలువ సమీప గ్రామాల ప్రజలు పిల్లలను హంద్రీనీవా కాలువ, చెరువు ప్రాంతాలకు



రాకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. పెద్దలు కూడా చెరువులో ఈత కొట్టేందుకు వెళ్లవద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో కుప్పం గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ చైర్మన్ ప్రతాప్ కుమార్, అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాజకుమార్, ప్రతాప్ సింహ తదితరులు పాల్గొన్నారు

# శ్రీసిటీని సందర్శించిన టెలికాం ప్రముఖుడు పద్మశ్రీ హనుమాన్ చౌదరి

శ్రీసిటీ, సెప్టెంబర్ 05, 2025 :
భారతదేశ టెలికాం విప్లవ ప్రముఖుడు, %ూచీూ% మాజీ చైర్మన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ఐటీ సలహాదారు, పద్మశ్రీ డాక్టర్ టి.హనుమాన్ చౌదరి శుక్రవారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆయనకు సాదర స్వాగతం పలికి, శ్రీసిటీ ఆవిర్భావం, ప్రగతి, ప్రత్యేకతల గురించి వివరించారు. డాక్టర్ చౌదరి సందర్శన తమకు అత్యంత గౌరవప్రదం అని వ్యాఖ్యానించిన డాక్టర్ సన్నారెడ్డి, భారతదేశ టెలికాం విప్లవంలో ఆయన మార్గదర్శక పాత్ర ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. 94 ఏండ్ల వయస్సులోనూ ఎంతో ఉత్సుకత, ఉత్సాహంతో శ్రీసిటీ పర్యటన రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఆయన విలువైన సలహాలు, సూచనలు శ్రీసిటీ అభివృద్ధికి, లక్ష్యానికి మరింత ప్రయోజనం చేకూర్చుతుందని చెప్పారు. ప్రపంచశ్రేణి పారిశ్రామిక కేంద్రం ఏర్పాటులో డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి దార్శనికతను డాక్టర్ టిహెచ్ చౌదరి అభినందించారు. శ్రీసిటీ సందర్శన ఒక అద్భుతమైన అనుభూతిగా పేర్కొన్నారు. 31 దేశాలకు చెందిన 240 కి పైగా గ్లోబల్ కంపెనీలు, 65 వేల మందికి ఉపాధి కల్పనతో భారత్ ఆర్థిక శక్తిగా ఎదుగుతున్న శ్రీసిటీ ప్రగతిని ప్రశంసించారు. శ్రీసిటీ పరిశ్రమల సీఈఓల సమావేశంలో పాల్గొన్న డాక్టర్ చౌదరి, “మేధో సంపత్తి, జగద్గురు భారత్” అనే అంశంపై ప్రసంగం చేశారు. ప్రపంచ నాయకత్వం కోసం భారతదేశ వ్యూహాత్మక చట్రాన్ని




ఆయన వివరించారు. భారతదేశాన్ని ప్రపంచ మార్గదర్శిగా మార్చడానికి సాంకేతిక పురోగతిని సాంస్కృతిక సమగ్రతతో సమలేఖనం చేయాల్సిన ఆవశ్యకతను తన ప్రసంగంలో హైలైట్ చేశారు




# గద్వాల్ జిల్లా పట్టణ ఆర్య సంఘ అధ్యక్షునిగా రెండవసారి ఆలూరు బిలకంటి రాము ఏకగ్రీవ ఎన్నిక

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శుక్రవారం ఆలూరు బిలకంటి రాము పట్టణ అధ్యక్షునిగా రెండవసారి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి బాలస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఆలూరు బిలకంటి రాము మాట్లాడుతూ గద్వాల పట్టణ ఆర్యవైశ్యులు తనపై నమ్మకంతో రెండోసారి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా ఎన్నుకోవడంతో వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గద్వాల పట్టణ ఆర్యవైశ్య సంఘంతోపాటు , ఆర్యవైశ్య మహిళా మండలి, ఆర్యవైశ్య యువజన సంఘం, కార్యవర్గం ప్రమాణ స్వీకారంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణకు పొదుపుకు మారుపేరు ఆర్యవైశ్యులని కొనియాడారు. నిబద్ధతతో వ్యాపారం నిర్వహిస్తూ ఒక రకంగా ప్రజలకు చేస్తున్నారని అన్నారు. సేవా దైవ కార్యక్రమాల్లో అన్నదానాల్లో ఆర్యవైశ్యులు ముందుండి వారికి తోచిన విధంగా ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ సమాజంలో ప్రత్యేక పాత్ర పోషిస్తూ ప్రజలందరి మన్ననలు పొందడంలో వారికి వారే సాటి అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎన్నికల్లో పాల్గొని ప్రజలకు మరింత సేవలో అందించేందుకు కృషియాలన్నారు. గద్వాల ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చిన ఆదుకునేందుకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జమ్మలమ అలయ చైర్మన్ మాజీ జెడ్పిటిసిలు ఎంపీపీలో ఎంపీటీసీలు కౌన్సిలర్లు గద్వాల పట్టణ, జిల్లా ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ మండల రిపోర్టర్ (శుభోదయం న్యూస్):
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బొంత ఈదయ్య,మరణించడం జరిగింది. వారి కుటుంబాన్ని బిజెపి స్టేట్ ఎక్స్క్యూటివ్ మెంబర్ సి,ఎన్,రెడ్డి,పరామర్శించి,5,000/ ఐదు రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆరూరు మాజీ సర్పంచ్ జినుకలదానయ్య , బొలుగుల భాగ్యమ్మ,బొంత భాస్కర్,శివరాత్రి శ్రీను, ఆలకుంట్ల దయాకర్, బొంత నరసింహ, శివరాత్రి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్ కు ఘనంగా సన్మానం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్ ): సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా “ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం వారు ఉత్తమ ఉపాధ్యాయులు గడ్డం జగదీశ్వర్, ఆంగ్లం సబ్జెక్ ఉపాధ్యాయులుగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల దుర్గయ్యపల్లె లో పనిచేస్తున్న జగదీశ్వర్ సేవలను కొనియాడుతూ స్థానిక లయన్స్ భవన్లో ఘన సన్మానం చేశారు. ఆంగ్లం సబ్జెక్ జిల్లా రిసోర్స్ పర్సన్ గా, డిజిటల్ లెసన్ ప్రెజెంటర్ గా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, ట్రైనింగ్ ఇస్తూ క్వాలిటీ ఎడ్యుకేషనల్ వ్యూహాలను అమలు చేస్తున్న బోధన విధానాలను , విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే%శీ%దుకు కృషి చేస్తున్న గడ్డ%శీ% జగదీశ్వర్ ను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ ఎల్లప్ప, సారయ్య లతో పాటు లయన్స్ ప్రతినిధులు రాజేందర్, మల్లికార్జున్, బంక రామస్వామి, తదితరులు ఘనంగా సన్మానించారు.ద




# జిల్లా దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్
(శుభోదయం న్యూస్) : జిల్లాలోని దివ్యాంగుల ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని జిల్లా దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది జిల్లా దివ్యాంగుల సేవా సంఘం తరపున ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును టీచర్ నాగరాజు సార్ కి ప్రధానం చేయడం జరిగింది. అలాగే జిల్లా సేవా సంఘం అధ్యక్షులు టెంకాయల చంటి మరియు జిల్లాలోని దివ్యాంగుల ప్రభుత్వ మరియు ప్రైవేట్ టీచర్లకు సన్మానం చేయడం జరిగింది.. సన్మానం పొందిన ఉపాధ్యా యులు లక్ష్మీకాంత్ రెడ్డి . వెంకటేశ్వర్లు కిశోర్ రామేశ్వరి కృష్ణ లక్ష్మీ మేడం, నర్సింహులు ఈ కార్యక్రమంలో జిల్లా సేవా సంఘం సభ్యులు జయంతుడు. వీరయ్య గౌడ్. కొండపల్లి కృష్ణ. ఎస్బిఐ బ్యాంక్ వంశీ సార్. సతీష్. ఎండి ఖలీల్. గోపాల్. హనుమంతు . తిరుమలేష్. అల్లపాడు రమేష్. కృష్ణుడు. నరసింహ. అనంతపురం పరశురాముడు. ఆంజనేయులు. అంజి. నవసత్ . రంగస్వామి. పాపన్న. ఇలియాస్. ఎండి ధోని. వెంకటేష్. మరియు తదితర దివ్యాంగులు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలని తుడా ఛైర్మన్ కు వినతి

: కార్వేటి నగరం  కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలంటూ తుడా ఛైర్మన్ కు వినతి పత్రం సమర్పించడం జరిగింది. కార్వేటి నగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలపాలంటూ మండలానికి చెందిన పలువురు టిడిపి నాయకులు కార్వేటి నగరం యువత మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని తుడా ఛైర్మన్ టి టి డి బోర్డు సభ్యులు డాలర్స్ దివాకర్ రెడ్డి గారికి వినతి పత్రం అందజేశారు .తిరుపతి జిల్లాకు సమీపంలో ఉన్న కార్వేటినగరం మండలాన్ని తిరుపతి జిల్లాలో కలిపితే తమ అన్ని విధాల సౌకర్యవంతంగా ఉంటుందని వ్యాపార పరంగాను చదువుల పరంగాను తమ విన్నపాని గౌరవనీయులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారితో చర్చించాలని కోరారు ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తామని తుడా ఛైర్మన్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. చంగల్ రాల్ యాదవ్. ప్రధాన కార్యదర్శి రాజేందర్ రెడ్డి. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు. ఎం రవి యాదవ్. వాసుదేవ రెడ్డి జగన్నాథం గురువర్మ మురళి. రాజేష్. వినయ్. వెంకట కృష్ణయ్య యాదవ్ బాలాజీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు



# సెప్టెంబర్ 22 నుంచి కనకదుర్గ దేవి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు



పలమనేరు, సెప్టెంబర్ 5 (
పట్టణంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గాదేవి దేవస్థానం దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను సెప్టెంబర్ 22వ తేదీ నుంచి అక్టోబర్ 2 వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా దసరా ఉత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రికను శుక్రవారం విడుదల చేశారు. దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు 11 రోజులపాటు 11 అవతారాల్లో భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. 22వ తేదీన ఆశ్వీయుజ శుద్ధ పాడ్యమి అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంతో దసరా ఉత్సవాలు ప్రారంభమవుతాయని చెప్పారు.

23వ తేదీన శ్రీ గాయత్రీ దేవి, 24వ తేదీన శ్రీ అన్నపూర్ణాదేవి, 25వ తేదీన శ్రీ కాత్యాయని దేవి, 26వ తేదీన శ్రీ మహాలక్ష్మీ దేవి, 27వ తేదీన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి, 28వ తేదీన శ్రీమహా చండీ దేవి, 29వ తేదీన మూలా నక్షత్రం రోజున శ్రీ సరస్వతీ దేవి, 30వ తేదీన శ్రీ దుర్గాదేవి, అక్టోబర్ 1న శ్రీ మహిషాసురమర్దినీ దేవి, అక్టోబర్ 2న విజయదశమి రోజున శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిస్తారని వివరించారు. విజయదశమి రోజు అమ్మవారి ఉత్సవ విగ్రహ పట్టణ ఊరేగింపు జరుగుతుందని, భక్తాదులందరూ ఈ దసరా మహోత్సవాలకు విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కె.వి రమణ, సిపి ప్రకాష్, కేఎన్ రత్నమ్మ, కే ఎన్ నేతాజీ, కే ఎం. నాగరాజు, యువరాజు, తిరుమలయ్య, డాక్టర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ మల్లం కృష్ణయ్యని పరామర్శించిన.. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి,

శ్రీకాళహస్తి సెప్టెంబర్ 5  శ్రీకాళహస్తి మండలం లో ఇటీవల గుండె ఆపరేషన్ చికిత్స చేసుకొని ,అక్కుర్తి సర్పంచ్ మల్లాం కృష్ణయ్య ను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు,అనంతరం వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆహార నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి, ఎంపీటీసీ రాములమ్మ, ప్రభాకర్,మంగళపురి సర్పంచ్ మొద్దుముడి రవి,ఉడ మలపాడు సర్పంచ్ మనోహర్,భాను ప్రకాష్ రెడ్డి, శివశంకర్, వేదం శ్యామ్, బాలసుబ్రమణ్యం, రమేష్, గంగారామయ్య,రవి, హరి, వీరయ్య, మురాగయ, టీ నాగరాజు, పెద్దగిరీ, మోడెం గంగరమయ, కమ్మ కొత్తూరు బాబీ, కామకొత్తూరు ప్రకాష్ నాయుడు, చలపతి ,హేమంత్, పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా జిల్లా కార్యవర్గం ఎన్నిక

(శ్రీకాళహస్తి సెప్టెంబర్ 5 ¯) : సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగాపి.లక్ష్మీ, ప్రధాన కార్యదర్శిగా ఎం.కవిత, కోశాధికారిగా కే.ఉషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆశాలు, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ల హక్కుల సాధన కోసం నూతన కార్యవర్గం సమరశీల పోరాటాలు చేస్తుందని అధ్యక్ష, కార్యదర్శులు స్పష్టం చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.ధనలక్ష్మి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య, కార్యదర్శి పెనగడం గురువయ్య తదితరులు పాల్గొన్నారు.




# ఉత్తమ టీచర్ గాలి శోభన్ కుమార్.

## వెంకన్నపాలెం స్కూల్ అసిస్టెంట్. (హెచ్. యం.).

## పలువురు అభినందనలు.

మనుబోలు. 5. 9. 2025(
మండలంలోని వెంకన్నపాలెం స్కూల్ అసిస్టెంట్ గాలి శోభన్ కుమార్ ఉత్తమ్మ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు. టీచర్స్ డే సందర్భంగా శోభన్ కుమార్ ను ఉత్తమ టీచర్ గా ప్రకటించింది విద్యాశాఖ. ఈ సందర్భంగా ఆయనకు సహచర టీచర్లు గ్రామస్తులు స్నేహితులు బంధువులు అభినందనలు చెప్పారు. మండలంలో ఐదు మంది ఉత్తమ ఉపాధ్యాయులను విద్యాశాఖ ప్రకటించింది. “మిలాడీ నబీ” సందర్భంగా శుక్రవారం జరగాల్సిన గురుపూజోత్సవాన్న శనివారము విద్యా శాఖ కార్యాలయంలో జరుపుకోనున్నట్లు సమాచారం సమాచారం.



# రామకుప్పం అభివృద్ధికి తోడ్పడండి

## మండల దేశం పార్టీ అధ్యక్షులు ఆనంద రెడ్డి



రామగుప్పం సెప్టెంబర్ 5
మండల కేంద్రమైన రామకుప్పం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆనంద్ రెడ్డి కోరారు శుక్రవారం లో జరిగిన స్థానికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రామ్ కుప్పంలోని ప్రధాన రహదారి ఇరువైపులా ఆక్రమణలు తొలగించి రోడ్డు అభివృద్ధి పనులు త్వరలో చేపట్టనున్నట్లు చెప్పారు ఇందుకు రోడ్డు స్థానికులు సహకరించాలన్నారు ప్రభుత్వం త్వరలో విమానాశ్రయ పనులను చేపట్టనున్నట్లు చెప్పారు ఇందులో భాగంగా రామగుప్పం వివిధ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రణాళిక సిద్ధం చేయండి దీనికి స్థానికుల సహకారం ఉంటే సకాలంలో పనులు పూర్తి చేయవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న రామకుప్పం మండలంలో విమానాశ్రయం తో పాటు పరిశ్రమల స్థాపనకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు భవిష్యత్తులో యువతకు ఉపాధి తో పాటు ప్రతి కుటుంబం బంగారు కుటుంబంలో మార్చేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నాడు చెప్పారు స్థానికులు తమ వంతు సహకార సహాయాన్ని అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునుస్వామి నేతలు పట్టణ నారాయణ చారి రామమూర్తి చలపతి చిన్న కృష్ణ అలివేలు మంగమ్మ గుర్రప్ప రామకృష్ణప్ప సురేష్, కామరాజు నాయక్ నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ను కలిసిన ఎమ్మార్పీఎస్ నేతలు



రామకుప్పం సెప్టెంబర్ 5
రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ టి మునస్వామి ని రామకుప్పం మండలం ఎమ్మార్పీఎస్ నేతలు శుక్రవారం కలిసి అభినందనలు తెలిపారు పేదల కోసం నిరంతరం శ్రమించే టి మునుస్వామి రాష్ట్రస్థాయిలో పదవి పొందడం భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాశిస్తున్నట్లు వారు ఈ సందర్భంగా ఆయనను కోరుతూ అభినందించారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు విజయ్ మాదిగ వెంకటేష్ మాదిగ రాఘవేంద్ర మాదిగ జయప్ప మాదిగ పనిని మాదిగ తదితరులు ఉన్నారు

# ద్రౌపతి సమేత ధర్మరాజు ఆలయంలో ప్రత్యేక పూజలు:

కార్వేటినగరం : కార్వేటినగరంలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఉదయం ఆలయంలో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలు పెరుగు తేనె హరిద్రవం చందనం పసుపు తో కూడిన అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద రాహుకాలం పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రవి యాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతమ్ రాజు, ఉపాధ్యక్షులు రవి రెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి మొదలియార్, ఉప కోశాధికారి సాయి రాయల్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# విద్యార్థి జీవితంలో వెలుగులు నింపే బాధ్యత ఉపాధ్యాయులదే

సదుం, సెప్టెంబర్ 5
ప్రతి విద్యార్థి జీవితంలో వెలుగులు నింపే బాధ్యత ఉపాధ్యాయులదే అని మండల విద్యాశాఖ అధికారి నటరాజను అన్నారుఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సదుం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను శుక్రవారం స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది. ఇది అందరికీ లభించని గౌరవప్రదమైన వృత్తి అని అన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి దారిదీపంలాంటి వారు. వారు చూపే మార్గమే శిష్యుల భవిష్యత్తును తీర్చిదిద్దుతుంది. మంచి ఉపాధ్యాయుడి స్ఫూర్తి ఒక విద్యార్థిని మాత్రమే కాకుండా, సమాజాన్ని మార్చగల శక్తి కలిగి ఉంటుంది” అని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఎం. కుమారస్వామి రాజు (ఎస్‌జిటి, మోడల్ స్కూల్ బూరగమంద), హేమలత (ఎస్‌జిటి, ఎంపీపీ స్కూల్ పొట్టెం వారి పల్లి), తిలోత్తమ (ఎస్‌జిటి, ఎంపీపీ స్కూల్ చింతపర్తి వారి పల్లి), చంద్రబాబు ఎస్జిటి మోడల్ స్కూల్ పాలమంద నుండి ఎంపికైన ఉపాధ్యాయులను, విశ్రాంత ఉపాధ్యాయులైన చాముండేశ్వరి, రామకృష్ణారెడ్డి, విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములునీ సన్మానించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి2 దామోదర, రాష్ట్ర ఉపాధ్యాయ నాయకులు మోహన్ కుమార్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీరామలు నాయక్, డాక్టర్ రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యాయ నాయకులు కిషోర్, వినోద్ ,నరేష్, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రెడ్డి నరసింహులు



సదుం సెప్టెంబర్ 5
సదుం మండలం మరవపల్లె పంచాయతీ చీకల చేను ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న రెడ్డి నరసింహులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఆయనను శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్ మరియు కలెక్టర్ అమిత్ కుమార్లు సన్మానించారు. వారి చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశంసా పత్రం అందుకున్నారు. విద్యలో చేసిన కృషి, క్రమశిక్షణ,సమాజ సేవ లను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు అధికారులు తెలియజేశారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం పట్ల రెడ్డి నరసింహులును పలువురు అభినందించారు.

# కట్టువపల్లి.. కొలనకుదురు. మధ్య సి. సి. మరియు బి. టి. రోడ్డుకు.. భూమి.. పూజ..

**-టిడిపి నాయకుడు ఎస్ నందగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం..**

**- భూమి పూజలో ఏఎంసీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. సొసైటీ అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య. ఆర్ అండ్ బి డి. ఇ. శ్రీమతి కె సురేఖ..**



మనుబోలు. 5.9.2025
నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలంలోని కట్టువపల్లి గ్రామంలో శుక్రవారం ఉదయం సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. రోడ్డుకూడలిలో జెసిబి వద్ద టెంకాయలు కొట్టి పనులకు శ్రీకారం చుట్టారు. సి. సి. మరియు. బిటి రోడ్డు నిర్మాణం చేస్తారు.

కట్టువపల్లి గ్రామ టిడిపి నేత సన్నారెడ్డి నందగోపాల్ రెడ్డి కృషితో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఇక్కడ రోడ్డు మంజూరు చేశారు.

ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం డి శ్రీమతి కె.సురేఖ సమక్షంలో ఏ.ఎం.సీ ఛైర్మన్ గాలి రామకృష్ణారెడ్డి. మండల సొసైటీ అధ్యక్షుడు పొన్నూరు రామకృష్ణయ్య. తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కాంట్రాక్టర్ బొమ్మి సురేంద్ర ఆయన కుమారులు బొమ్మి సుమంత్ బొమ్మి వినీత్.మహేంద్ర కట్టువపల్లి గ్రామ టిడిపి నేతలు ఎంట్రపల్లి మహేంద్ర(చిన్నా) పిడూరు మల్లికార్జునెడ్డి. రామ్మూర్తి స్వామి. యం. మల్లికార్జున రెడ్డి. మందపాటి కోటేశ్వర్ రెడ్డి ఎం మహేంద్ర. తదితరులు పాల్గొన్నారు.